రిబ్బన్ కట్ చేసి ఇనిస్టిట్యూట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, మంత్రి బుగ్గన, కలెక్టర్ డాక్టర్ సృజన

సమస్యలతో సతమతం

- మహిళలను వేధిస్తున్న ఇబ్బందులు - నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

అన్నింటా సమాన హక్కులు ఉండాలని చెబుతున్నా 'ఆమె' సమస్యలతో సతమతం అవుతోంది. మహిళలను పలు ఇబ్బందులు వేధిస్తున్నాయి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల సమస్యలపై కథనం...

గత కొన్ని సహస్రాబ్దాలుగా మహిళలు మార్పులకు దూరంగా ఉన్నారు. పురాతన కాలం నుండి మధ్యయుగ కాలంలో భారతదేశంలో పురుషులు, మహిళలు ఇద్దరికీ సమాన హక్కులను అనేక మంది సంస్కర్తలు ప్రోత్సహించారు. అయితే మహిళలు అత్యాచారం, యాసిడ్ దాడులు, వరకట్న హత్యలు, బలవంతపు వ్యభిచారం వంటి హింసను నిరంతరం ఎదుర్కొంటున్నారు. ఆధునిక భారతదేశంలో సతి, జౌహర్ మరియు దేవదాసి పద్ధతులు నిషేధించబడ్డాయి. అయినప్పటికీ, సమాజంలో స్త్రీల మధ్య హింసకు కారణమయ్యే ఈ పద్ధతులు మారుమూల ప్రాంతాల్లో ఇప్పటికీ వాడుకలో ఉన్నాయి. భారతదేశంలోని మహిళల ప్రస్తుత స్థితి అనేక సవాలక్ష సమస్యలను ఎదుర్కొంటోంది. మహిళా, శిశు అభివృద్ధి శాఖ నివేదిక ప్రకారం భారతదేశంలో దాదాపు 70 శాతం మంది మహిళలు గృహ హింసకు గురవుతున్నారు. వరకట్న వ్యవస్థ అనేది భారతదేశంలోని ఆర్థిక వ్యవస్థ, ఇది వధువు కుటుంబంపై ఆర్థిక భారంగా మారింది. దిగువ తరగతి కంటే పై తరగతి కుటుంబం వరకట్న వ్యవస్థలో నిమగ్నమై ఉండే అవకాశం ఉంది. ఆధునిక భారతదేశంలో వరకట్నం ఒక సామాజిక విపత్తుగా మారింది. ఆ ఆచారం కారణంగా మహిళలు అనేక రకాల అఘాయిత్యాలకు, వేధింపులకు గురవుతున్నారు, వాటిలో అత్యంత క్రూరమైన, అమానవీయమైనది వరకట్న హత్య. ఉన్న ప్రాంతాల్లో ఉపాధి లేకపోవడం వల్ల మహిళలు దూర ప్రాంతాలకు పని కోసం వెళ్లాల్సి వస్తోంది. పని ప్రదేశాల్లోనూ మహిళలు వేధింపులకు గురవుతున్నారు. మద్యం రక్కసి వల్లే మహిళలపై దాడులు, వేధింపులు పెరిగిపోయాయని మహిళా సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మార్చి 8నే మహిళా దినోత్సవం ఎందుకు?

1908లో న్యూయార్క్ నగర వీధుల్లో తమ హక్కుల సాధన కోసం వేలాది మంది మహిళా కార్మికులు నిర్వహించిన వీరోచిత పోరాటానికి గుర్తుగా మార్చి8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రకటించారు. సుమారు 15 వేల మంది మహిళలు మహిళాహక్కుల ఉద్యమ నేత క్లారా జెట్కిన్ నేతృత్వంలో ఈ ఉద్యమంలో పాల్గొన్నారు. దీంతో పాటు మహిళలు ఓటు వేయాలనే డిమాండ్ను కూడా ఇందులో చేర్చారు. కఠినమైన పని పరిస్థితులు, ఎక్కువ పని గంటలు, తక్కువ వేతనాలకు వ్యతిరేకంగా ఈ నిరసన సాగింది. ఆ మహిళల జ్ఞాపకార్థం 1909 ఫిబ్రవరి 28న అమెరికాలో తొలిసారిగా మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. 1909లో సోషలిస్ట్ పార్టీ ఆఫ్ అమెరికా మహిళా దినోత్సవాన్ని జరుపుకోవాలని ప్రకటించింది. 1917లో మొదటి ప్రపంచ యుద్ధంలో, రష్యా మహిళలు శాంతి ఉద్యమం చేపట్టారు. దీంతో రష్యా 'చక్రవర్తి నికోలస్' తన పదవికి రాజీనామా చేశాడు. మహిళలకు ఓటు హక్కు కూడా లభించింది. ఈనేపథ్యంలోనే యూరోప్ మహిళలు మార్చి 8న శాంతి కార్యకర్తలకు మద్దతుగా ర్యాలీలు చేపట్టారు. ఈ ఉద్యమాల ఫలితానే 1975లో ఐక్యరాజ్యసమితి మార్చి 8ని 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం'గా ప్రకటించింది.

చట్టాలు కాగితాలకే పరిమితం

మహిళలపై దాడులు పెరిగిపోయాయి. మద్యాన్ని నియంత్రించడంలో ప్రభుత్వం విఫలం కావడమే వాటన్నిటికీ కారణం. మద్యపాన నిషేధం అని చెప్పినా అది ఎక్కడా కనిపించడం లేదు. మద్యం మత్తులో మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. మహిళలపై దాడులకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించేలా చట్టాలు తేవాలి. ఉన్న చట్టాలు కాగితాలకే పరిమితం అవుతున్నాయి. అమలుకు నోచుకోవడం లేదు. ఉపాధి లేక వేరే ప్రాంతాలకు వెళ్లడం వల్ల మహిళలు సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తోంది. మహిళలకు ఉపాధి కల్పించాలి. చట్ట సభల్లో 2029 నుంచి మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని చెబుతున్నారు. ఎప్పుడో చేసే దానికి ఇప్పుడెందుకు జిఒ చేశారు. మహిళలకు ఎక్కడా సమాన హక్కులు లేవు. కింది స్థాయి నుంచి మార్పు వస్తేనే మహిళలకు సమాన హక్కులు దక్కుతాయి.

- ఎన్.అలివేలు, ఐద్వా జిల్లా కార్యదర్శి.

బెదిరింపులు ఎక్కువయ్యాయి

42 రోజులు చేసిన సమ్మె కాలపు వేతనము ఇవ్వలేదు. సమ్మె అనంతరం సిడిపిఒ సూపర్వైజర్ల బెదిరింపులు ఎక్కువయ్యాయి. మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లు చేస్తామన్నారు కానీ చేయలేదు. ఇంతవరకు శాలరీ కూడా ఇవ్వలేదు. సమ్మె కాలానికి సంబంధించిన జీవోలు రాలేదు. వితంతు, హ్యాండీక్యాప్డ్, అమ్మఒడి లాంటి సంక్షేమ పథకాలు అందడం లేదు. ఆయాలు, టీచర్లు కొందరు జూన్లో రిటైర్డ్ అయినా ఇంత వరకు వారికి ఎలాంటి బెనిఫిట్స్ రాలేదు.

- రేణుకమ్మ, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు.

పనులన్నీ మాతో చేస్తున్నారు

కేవలం రూ. 10వేల జీతం ఇస్తూ యాప్‌లు డౌన్లోడ్ చేసి ఎఎన్ఎంలు చేసే పనులన్నీ మాతో చేస్తున్నారు. ట్యూబెక్టమీ కేసులకు రూ.150 ఇచ్చేవారు. అకౌంట్లో వేస్తామని ఇంత వరకు వేయలేదు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రెండు లక్షలు ఇవ్వాలి. వయోపరిమితి 60 నుండి 62 సంవత్సరాలకు పెంచాలి. డ్యూటీలో ఉండి మరణిస్తే పది లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలి. వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. ప్రమాద బీమా ఐదు లక్షలు ఇవ్వాలి. మెటర్నిటీ, మెడికల్ లీవులు ఇవ్వాలి. ఏఎన్ఎం ట్రైనింగ్ అయిన వారికి ఉద్యోగంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి.

- శివలక్ష్మి, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి.

క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ రాయలసీమకు గర్వకారణం

- నాడు-నేడు ఆస్పత్రులు, మెడికల్ కళాశాలల రూపురేఖలు మార్చాం
- ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

రాష్ట్రంలోనే మొట్టమొదటి పూర్తి స్థాయి క్యాన్సర్ హాస్పిటల్ కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఏర్పాటు చేయడం రాయలసీమకు గర్వకారణమని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రూ.120 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన స్టేట్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌ను, నిర్మించిన 10 బెడెడ్ బర్న్స్ యూనిట్‌ను, విద్యార్థుల పరీక్ష హాలును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎటువంటి సమస్యకైనా ఉమ్మడి రాష్ట్రాల్లో ప్రయివేట్ క్యాన్సర్ హాస్పిటల్స్ ఒమేగా లాంటివి ఉన్నాయని, వాటిలో ఏ విధంగా అయితే ట్రీట్‌మెట్ ఇస్తున్నారో అంతకంటే మెరుగైన పరికరాలతో పాటు, అన్ని రకాల స్పెషలిస్ట్ వైద్యులతో పాటు, సామాన్యుడు ట్రీట్‌మెంట్ పొందేందుకు అవకాశం ఉందన్నారు. ఈ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌లోని పరికరాల్లో ఒక లినియర్ ఎక్సలేటర్ మాత్రమే రూ.54 కోట్లతో కొనుగోలు చేశామని, ఈ పరికరం పెద్ద పెద్ద ఆస్పత్రుల్లో కూడా ఉండదని తెలిపారు. అదే విధంగా అడ్వాన్స్‌డ్ సిటి స్కాన్, ఎక్స్ రే స్కాన్, ఎంఆర్ఐ స్కాన్, బెడ్ స్కాన్, ఇటువంటి పరికరాలతో పాటు ముంబయి లాంటి పెద్ద పెద్ద నగరాల్లో ఉపయోగించే 3డి థర్మాస్కోపిక్ చేసేందుకు ఉపయోగించే లాంత్ర స్కోపిక్ పరికరం కూడా అందుబాటులో ఉందన్నారు. స్టేట్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌లో 250 మంది వైద్యులు, సిబ్బంది పని చేస్తున్నారని, ఇందులో అన్ని రకాల సూపర్ స్పెషలిస్ట్ వైద్యులు ఉన్నారని తెలిపారు. ముఖ్యమంత్రికి, రాష్ట్ర ప్రభుత్వానికి వైద్యం పట్ల ఎంత ఆలోచన, చిత్తశుద్ధి ఉందనే విషయాన్ని దీన్నిబట్టి తెలుసుకోవచ్చన్నారు. కర్నూలు నగరంలో ఉన్న కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల, కర్నూలు మెడికల్ కళాశాల చాలా పేరు, ప్రఖ్యాతలు ఉన్న కళాశాలలని తెలిపారు. భారతదేశంలోనే కాకుండా ఇతర దేశాల్లో ఉన్న వైద్యులు కూడా మీరు ఏ కళాశాల నుంచి వచ్చారంటే కర్నూలు మెడికల్ కళాశాలని చాలా గొప్పగా చెప్పుకుంటారని పేర్కొన్నారు. నాడు-నేడు కింద పిహెచ్‌సిలు, హెల్త్ సెంటర్లు, హాస్పిటల్స్, మెడికల్ కళాశాలల రూపురేఖలు మార్చినట్లు తెలిపారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ యునైటెడ్ కింగ్‌డమ్ దేశం నుంచి తీసుకొచ్చినట్లు చెప్పారు. కలెక్టర్ డాక్టర్ జి.సృజన, ఎమ్మెల్సీ మధుసూదన్, జడ్‌పి ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, జెసి నారపురెడ్డి మౌర్య, కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవ్ తేజ, డిఆర్ఒ మధుసూదన రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

టిడిపికి పట్టం కట్టండి

- నిజం గెలవాలి కార్యక్రమంలో నారా భువనేశ్వరి
- బాధితులకు రూ.3 లక్షల ఆర్థికసాయం

ప్రజాశక్తి-తుగ్గలి/ క్రిష్ణగిరి

రాష్ట్రంలో కొనసాగుతున్న అరాచక పాలన త్వరలో ముగుస్తుందని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి అన్నారు. గురువారం తుగ్గలి మండలం మీటేతండా కడమకుంట్ల గ్రామాలలో మాజీ ఎంపిటిసి రమావత్ లక్ష్మీబాయి, కడమకుంట్ల గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త వడ్డే చిన్న రాముడు, క్రిష్ణగిరి మండలం ఎస్‌హెచ్ ఎర్రగుడి గ్రామంలో పింజారి సుభాన్ గుండెపోటుతో మృతిచెందిన కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి రూ.3 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. చంద్రబాబును అక్రమంగా పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపారని ఆవేదనకు గురై వారు చనిపోయారని ఆమె తెలిపారు. ఆమె మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఏ తప్పు చేయకపోయినప్పటికీ వైసిపి అరాచక ప్రభుత్వం అక్రమంగా కేసులు నమోదు చేసి, జైలుకు పంపిందన్నారు. అందువల్ల ఈ ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం టిడిపికి ప్రజలు పట్టం కట్టాలని కోరారు. నిరుద్యోగులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు కూడా ప్రభుత్వం పెంచిన ధరు భరించలేక అనేక ఇబ్బందులు గురవుతున్నారన్నారు. వైసిపి అరాచక ప్రభుత్వాన్ని ప్రజలు సాగ పంపేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆమె తెలిపారు. త్వరలో జరుగుతున్న ఎన్నికలలో టిడిపి కార్యకర్తలు, నాయకులు సైనికులుగా పనిచేసి టిడిపిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు బిటి నాయుడు, టిడిపి పత్తికొండ ఎమ్మెల్యే అభ్యర్థి కెఇ. శ్యాం కుమార్, మాజీ జడ్‌పి ఛైర్మన్ బత్తిన వెంకటరాముడు, శాలివాహన సంఘం మాజీ ఫెడరేషన్ ఛైర్మన్ తుగ్గలి నాగేంద్ర, మాజీ జెడ్పిటిసి వరలక్ష్మి, క్రిష్ణగిరి మండల టిడిపి అధ్యక్షుడు మర్రి శ్రీరాములు, మాజీ ఎంపిపి కొమ్ము వెంకటేశు, సర్పంచి మస్తాన్‌బి, తదితరులు పాల్గొన్నారు. **ఆస్పరి** మండలం హాలిగేర గ్రామంలోని టిడిపి కార్యకర్త బోయ ఉరుకుంద కుటుంబాన్ని టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పరామర్శించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అక్రమంగా పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపారని జీర్ణించుకోలేక హాలిగేర గ్రామానికి చెందిన మునెమ్మగారి బోయ ఉరుకుంద గుండెపోటుతో మృతి చెందారు. నారా భువనేశ్వరి పరామర్శించి కుటుంబానికి రూ.3 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించారు. టిడిపి జిల్లా అధ్యక్షులు బిటి.నాయుడు, ఆలూరు ఇన్‌ఛార్జి కోట్ల సుజాతమ్మ, టిడిపి పత్తికొండ ఎమ్మెల్యే అభ్యర్థి కెఇ.శ్యాంబాబు, ఆదోని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, గుడిసె కృష్ణమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

తుగ్గలిలో బాధితులను పరామర్శిస్తున్న భువనేశ్వరి, నాయకులు

ఆస్పరిలో బాధితులను పరామర్శిస్తున్న భువనేశ్వరి, నాయకులు

మహిళను గౌరవించు

ప్రతీ మహిళను తల్లిగా భావించి
గౌరవించు అని కుమారునికి బోధించి, శీలవంతునిగా
పెంచిన
మాతృమూర్తులను గన్న భరత దేశంలో, మాతృస్వామ్య
వ్యవస్థకు
పునాది అయిన పుణ్య భూమిలో,
వీర నారీ మణులు, దేశ ప్రధానులు
దేశాధ్యక్షులు, ఆర్థిక మంత్రులు, రక్షక దళాధి పతులు, విమాన చోదకులు, అంతరిక్ష యాత్రికులు, శాస్త్ర సాంకేతిక నిపుణులు మహిళలుగా రాజిల్లు తున్న భరత ఖండం లో.......
నేడు పురుషాధిక్యత పొరలు గమ్మి, యాసిడ్ దాడు లా?
కామాంధులు చెలరేగి కళ్ళకు కుళ్ల పట్టి,
మహిళ లను కించ పరిచే మాటలు, వెకిలి చేష్టలు,
పసి బిడ్డలు, మాతృమూర్తులను కావర మెక్కి విచక్షణ మరచి అత్యాచారాలా?
ఎటు పోతున్నదీ సమాజం?ఇదేనా నాగరికత నైజం?
స్త్రీ మూర్తిని విలాస వ్యాపార వస్తువుగా మార్చి రాక్షసానందం పొందుతున్న ఓ మానవ రూప మృగమా!
నీకు అమ్మగా, అక్కగా, చెల్లిగా, అర్ధాంగిగా, కోడలిగా, బిడ్డగా అవతరించి నీవు ఊపిరి పీల్చినది మొదలు, ఊపిరి విడిచే వరకూ నిన్ను కంటికి రెప్పలా ఏదో ఒక రూపంలో కాపాడుతున్నది ఓ స్త్రీ మూర్తి అని ఎప్పుడు గుర్తిస్తావు?
మహిళ అబల కాదు ఆది శక్తి రూపమయిన అమ్మ అని?ఆమెను హింసిస్తే ఏదో ఒక రోజు జాతి వినాశనం తప్పదని?
ఆమె పాదాల క్రింద మహిషాసురునివై, కోపాగ్ని కీలలకు నరకాసురునివై భస్మమవుతావని, ఎప్పుడు గ్రహిస్తావు??..

డాక్టర్ బివి. స్వరూప్ సిన్హా
9866137204

ఆర్‌డిఒ స్పందించి దళితులకు న్యాయం చేయాలి

దళితులకు ఇచ్చిన భూపట్టాలు వారికే కేటాయించాలి
అధికార పార్టీ నాయకుల ఆగడాలను అరికట్టాలి
పత్తికొండలో దళిత , ప్రజాసంఘాల భారీ ప్రదర్శన

ప్రజాశక్తి- మద్దికేర/పత్తికొండ

పత్తికొండలో ప్రదర్శన చేస్తున్న దళిత , ప్రజాసంఘాలు

వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దళితులపై దాడులు, దళితుల భూములను ఆక్రమించుకోవడంలో రోజురోజుకు అధికార పార్టీ నాయకులకు అడ్డే లేకుండా ఇష్టానుసారంగా ఆక్రమించుకుంటున్నారని దళిత సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్‌డిఒ జోక్యం చేసుకుని దళితులకు న్యాయం చేయాలని కోరారు. గురువారం ఎపి ఎంఆర్‌పిఎస్, కెవిపిఎస్, ఇతర దళిత ప్రజా సంఘాల నాయకులు రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో పత్తికొండ నాలుగు స్తంభాల కూడలి దగ్గర రోడ్డు నిర్బంధం చేసి రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎపిఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బురుజుల పుల్లికొండ అధ్యక్షత వహించారు. ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కన్వీనర్ రామకొండ వెంకటేశ్, కెవిపిఎస్ జి.రమేష్, సిపిఎం సీనియర్ నాయకులు రంగారెడ్డి, సిపిఐ మండల అధ్యక్షులు రాజసాహెబ్, ఎపిడబ్ల్యుజెఎఫ్ పత్తికొండ నియోజకవర్గ అధ్యక్షుడు ఎం.సాల్ రంగడు, మద్దికేర సిఐటియు నాయకులు రాముడు మాట్లాడారు. మద్దికేర మండల కేంద్రానికి చెందిన దళితులకు 2014 సంవత్సరంలో సర్వేనెంబర్ 444/2 బిలో నాలుగు ఎక్కరాల భూమిని ఎస్‌సి కార్పొరేషన్ నిధుల కింద 124 మంది దళిత కుటుంబాలకు భూ పట్టాలు పంపిణీ చేశారు. కొన్ని అనివార్య కారణాల వలన దళితులకు ఇండ్లు నిర్మించుకోలేదన్నారు. భూమిని బీడుగా పెట్టడం వల్ల దానిపై కొంతమంది అధికార పార్టీ నాయకులు కన్నేశి రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై, ముడుపులు చెల్లించి అగ్రవర్ణాలు వారు పటాలు చేయించుకోవాలని ప్రయత్నిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న స్థానిక దళిత నాయకులు ఎపి ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు పారా రాఘవేంద్ర ఆధ్వర్యంలో 28 రోజులగా రీలే నిరాహార దీక్షలు చేసినా స్పందన లేకపోవడం సిగ్గుచేటని అన్నారు. రెవెన్యూ డివిజన్ అధికారులతో అధికార పార్టీ నాయకులతో లోలోపల ఎవరికి తెలియకుండా ఆర్‌డిఒ కార్యాలయంలో లాటరీ పద్ధతుల్లో అగ్రకులాల వారు పట్టాలు తీసుకునే క్రమంలో దళిత నాయకులు తెలుసుకొని బుధవారం ధర్నా నిర్వహించినా ప్రయోజనం లేదు. దీంతో మనస్థాపానికి గురైన రాఘవేంద్ర పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్బడారన్నారు. అయినా చెవిటి వాడి ముందు శంకు ఊదిన చందంగా మారిందన్నారు. రెవెన్యూ డివిజన్ అధికారులు ఇప్పటికైనా స్పందించి అధికార పార్టీ నాయకుల ఆగడాలకు స్వస్తి చెప్పి దళితులకు చెందాల్సిన పట్టాలను దళితులకే దక్కేలా చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి మద్దికేర అధికార పార్టీ నాయకులు చేస్తున్న అరాచకాలను స్వస్తి చెప్పి దళితులకు న్యాయం చేసే విధంగా చూడాలని కోరారు. లేనిపక్షంలో దళితుల ప్రజా సంఘాల నాయకులు ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా, నిరసన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. సిఐటియు మండల కార్యదర్శి బురుజుల రాముడు, జిల్లా నాయకులు ఆనంద్ కుమార్,ముత్యాల ఈశ్వర్, జె.రవికుమార్, బొంతల నరసింహులు, మేడి మధుబాబు, మండల అధ్యక్షుడు రాము, కేవిపియస్ నాయకులు రమేష్, దస్తగిరి, దనుంజయ, సుదాకర్, నాగేశ్వరరావు, జైబీమ్‌నాయకులు శాంతరాజు, సంజీవ్,. బొజ్జన్న, పుల్లిగప్ప, మహిళలు, బి.శాంతకుమారి, పక్కిరమ్మ, లక్ష్మీ, ఎంకమ్మ పాల్గొన్నారు.

ఇది మహిళా సాధికారత యుగం: డాక్టర్ అఖ్తర్ బాను

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

మహిళల శక్తిని పెంపొందించడానికి భారతదేశం అనేక వినూత్న విదానాలను అవలంబించినది. నిస్సందేహంగా మహిళా సాధికారత ద్వారా ఏర్పడే విలువల వ్యవస్థ ఫలితంగా మంచి కుటుంబం, సమాజం. వేగవంతమైన దేశ అభివృద్ధికి దారి తీస్తుంది. భారతదేశంలో, మొత్తం జనాభాలో మహిళలు సగం ఉన్నారు. ఈ మహిళాశక్తి దేశాభివృద్ధికి తోడ్పడితే, వారికీ సమాన అవకాశాలు కల్పిస్తే అచిరకాలంలోనే మనదేశం అగ్రదేశాల సరసన చేరుకుంటుంది. మహిళలు సాధికారత పొందినప్పుడు, సమాజం సాధారణంగా సాధికారత పొందుతుంది. తద్వారా భవిష్యత్తు సురక్షితం అవుతుంది. దీన్ని నిర్ధారించడానికి స్త్రీ విద్య తప్పనిసరి. మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా అవకాశం కల్పించే గొప్ప సంప్రదాయం భారతదేశానికి ఉంది. ప్రపంచవ్యాప్తంగా అనేక అభివృద్ధి చెందిన దేశాల కంటే భారతీయ మహిళలు చాలా ముందుగానే ఓటు హక్కును పొందారు. సుస్థిర అభివద్ధి సాదనకు మహిళల సాధికారత , స్వయంప్రతిపత్తి ,వారి రాజకీయ, సామాజిక, ఆర్థిక ,ఆరోగ్య స్థితి మెరుగుదల అత్యంత కీలకం.

నిజమైన మహిళా సాధికారత అనేది స్త్రీలు తమ పూర్తి సామర్థ్యాన్ని సాధించగల ,వివక్ష, అణచివేత, హింస నుండి స్వేచ్ఛగా జీవించ గలిగే వాతావరణాన్ని సృష్టించడం. నిజమైన మహిళా సాధికారతను తెలియజేయడానికి, ప్రస్తుత అధికార వ్యవస్థ నిర్మాణాలను సవాలు చేయడానికి , లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడానికి నిరంతర కృషి అవసరం.

డా అఖ్తర్ బాను,కన్వీనర్
మహిళా సాధికారత శాఖ, సిల్వర్ జుబ్లీ ప్రభుత్వ కళాశాల, క్లస్టర్ విశ్వవిద్యాలయం, కర్నూలు

మహిళల రక్షణకు ప్రత్యేక చట్టాలు తేవాలి

- మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శమంతకమణి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

మహిళలు అన్ని రంగాల్లో రానిస్తున్న ప్రస్తుత సమాజంలో మహిళలపై అత్యధిక లైంగిక వేధింపులు, లైంగిక దాడులు జరుగుతున్నాయి. వీటిని ఎప్పటికప్పుడు అరికట్టెందుకు తక్కువ కాలంలో ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా శిక్ష పడేలా చర్యలు ఉండటం ద్వారా వాటిని అరికట్టవచ్చు. తమను తాము రక్షించుకొనుటకు ఆత్మరక్షణ కోసం టైక్వాండో కరాటే వంటి శిక్షణలు మహిళలకు చాలా అవసరమని నగరూరు సుబ్రహ్మణ్యం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా టైక్వాండో శిక్షణ కూడా ఇస్తున్నాం. ఈ అవకాశాన్ని ఎంతోమంది విద్యార్థినిలు వినియోగించుకుంటున్నారు. ఈ ట్రస్ట్ ద్వారా నేర్చుకున్న అమ్మాయిలు జాతీయ స్థాయి పోటీలకు కూడా వెళ్ళారన్నారు. మహిళలు తమ హక్కుల సాధన కోసం ముందుకు సాగాలని ఆశిస్తూ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

రవీంధ్రలోమహిళా దినోత్సవం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలను 'ముగ్ధ-2024' శీర్షికతో గురువారం నిర్వహించారు. గత దశాబ్ద కాలంగా ముగ్ధ అను శీర్షికతో జీ.పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాలలో నారీ ఉత్సవ్ అన్న శీర్షికన విజయవంతంగా మహిళా దినోత్సవాన్ని నిర్వహించడం పట్ల కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ తమ హర్షం వ్యక్తం చేసారు. మహిళా దినోత్సవ సంబరాల చివరి రోజును వివిధ రంగాలకు చెందిన మహిళల సమక్షంలో నిర్వహించారు. యూనివర్సిటీ రిలేషన్స్ ఇపామ్ సిస్టమ్స్ సీనియర్ టాలెంట్ డెవలప్మెంట్ స్పెషలిస్ట్ కాజల్ తివారి, రవీంద్ర సంస్థల సిఇఒ డాక్టర్ జె. మమతా మోహన్, గైనకాలజిస్ట్ డాక్టర్ ఆర్ శ్రావ్య, సి ఎన్ హాస్పిటల్స్ మాట్లాడారు. ఉన్నత మైన విద్య అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారన్నారు. నేటి మహిళలు తమ తల్లితండ్రులను గౌరవించడం మొదలుకుని తమ జీవిత లక్ష్యాలను అందుకోవడానికి స్థిరమైన వ్యక్తిత్వాన్ని పెపొందించుకోవాలన్నారు. మహిళలు సమాజంలో నేడు జరుగుతున్న అరాచకాలను దృష్టిలో ఉంచుకొని ఎల్లప్పుడు జాగరూకులై ఉండాలని తెలిపారు. కలశాలలో నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతి ప్రదానం చేసారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ డాక్టర్ కెఇ.శ్రీనివాస మూర్తి డాక్టర్ సి శ్రీనివాసరావు, డీన్స్, విభాగాధిపతులు, ముగ్ధ కన్వీనర్ డాక్టర్ ఎం.జయ లక్ష్మి, కో- కన్వీనర్స్ డాక్టర్ ఎస్. అనురాధ, జి. స్పందన, నారీ ఉత్సవ్ కన్వీనర్ డాక్టర్ బి.సునీత, కో-కన్వీనర్ లక్ష్మి పాల్గొన్నారు.

వైఎస్ఆర్ చేయూత ద్వారా రూ.239.30 కోట్లు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

వైఎస్ఆర్ చేయూత పథకం ద్వారా జిల్లాలోని 1,27,626 మంది అక్క చెల్లెమ్మల జీవన ఉపాధికి తోడుగా ఉండేందుకు రూ.239.30 కోట్లు నేరుగా వారి ఖాతాలలోకి జమ చేశామని జిల్లా రెవెన్యూ అధికారి కె.మధుసూదన్ రావు పేర్కొన్నారు.

గురువారం వైఎస్ఆర్ చేయూత నాలుగవ విడత ఆర్థిక సాయాన్ని బటన్ నొక్కి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని జిల్లా రెవెన్యూ అధికారి కె.మధుసూదన్ రావు, డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక, డిసిఎంఎస్ ఛైర్మన్ శిరోమణి మద్దయ్య, 25వ వార్డు కార్పొరేటర్ సత్యనారాయణమ్మ, డిఆర్‌డిఎ పిడి సలీం బాషా, మెప్మా పిడి నాగశివలీల, లబ్ధిదారులు వీక్షించారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ అధికారి శ్రీనివాస కుమార్, డిఆర్‌డిఎ సిబ్బంది, మెప్మా సిబ్బంది లబ్ధిదారులు పాల్గొన్నారు.

వైద్యమందక రెండు రోజుల్లో ఇద్దరు మృతి

- ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రికి వస్తే ఒక్కరూ ఉండరు
- డ్యూటీ డాక్టర్‌తో వాగ్వాదానికి దిగిన మృతుని బంధువులు
- ఆస్పత్రి ముందు గ్రామస్తుల నిరసన

ప్రజాశక్తి - హోళగుంద

వైద్యులు అందుబాటులో లేకపోవడంతో ఓ ఐదేళ్ల బాలుడు మృతి చెందిన సంఘటన మరువక ముందే.. మరో వ్యక్తి మృతి చెందారు. ఆస్పత్రిలో వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి ఉంటే ఆ వ్యక్తి బతికే వాడని అతని బంధువులు, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాలిలా ఉన్నాయి... హోళగుంద మండలం గజ్జెహళ్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఉదయం మంగలి అంజి (35) అనే వ్యక్తి తన ఇంటి వద్ద స్పృహ తప్పి కింద పడిపోయారు. ఆయన కుటుంబ సభ్యులు హుటాహుటినా స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వైద్యులు, వైద్య సిబ్బంది ఒక్కరూ అందుబాటులో లేకపోవడంతో ఆదోనికి తరలిస్తుండగా మార్గంమధ్యలో మృతి చెందారు. 11.35 గంటలకు డ్యూటీకి హాజరైన డాక్టర్ రాధమ్మతో మృతుని బంధువులు, గ్రామస్తులు వాగ్వాదానికి దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రెండు రోజుల్లో ఒకే కులానికి చెందిన ఇద్దరు చనిపోయారని, ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రికి వస్తే వైద్యులు, స్టాఫ్ నర్సులు ఎవరూ అందుబాటులో లేరని తెలిపారు. గ్రామం నుంచి పది కిలోమీటర్ల దూరంలోని పెద్దహరివాణానికి లేదా ఆదోనికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని వాపోయారు. వైద్యులు స్థానికంగా అందుబాటులో ఉండి ఉంటే ఇద్దరి ప్రాణాలు దక్కేవని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యులు స్థానికంగా ఉండకుండా ఆదోనిలో ఉంటున్నారని, ఆస్పత్రికి మధ్యాహ్నం 12 గంటలకు వస్తున్నారని పేర్కొన్నారు. 3 గంటలకు ఇళ్లకు వెళ్లిపోతున్నట్లు వాపోయారు. వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆస్పత్రి వద్ద గ్రామస్తులు నిరసన చేపట్టారు. ఈ విషయంపై ఆదోని డిప్యూటీ డిఎంహెచ్ఒ సత్యవతిని వివరణ కోరగా... వైద్యులు సమయపాలన పాటించాలని, ఆస్పత్రి 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్యులపై ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

డ్యూటీ డాక్టర్‌తో వాగ్వాదానికి దిగిన బంధువులు, గ్రామస్తులు

మహిళా హక్కుల పరిరక్షణకు కృషి

- మహిళా చట్టాలను చిత్తశుద్ధిగా అమలు చేయాలి - శ్రామిక మహిళా సంఘం రాష్ట్ర నాయకులు నిర్మల

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మహిళా హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని శ్రామిక మహిళ సంఘం రాష్ట్ర నాయకులు పి.నిర్మల కోరారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పద్మశాలి కల్యాణ మండపంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు నాగమణి, ఐద్వా జిల్లా కార్యదర్శి అలివేలమ్మ, జిల్లా నాయకులు సుజాత మాట్లాడారు. మహిళా హక్కుల కోసం అనేక పోరాటాలు చేయడం ద్వారానే అనేక చట్టాలు తీసుకొచ్చారని తెలిపారు. మహిళల్లో రాజకీయ, ఆర్థిక చైతన్యం పెరగాలని చెప్పారు. మహిళా అక్షరాస్యతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలో బాలిక అక్షరాస్యత తక్కువగా ఉందన్నారు. వీటన్నింటినీ అధిగమించిననాడే మహిళా దినోత్సవ వేడుకలను పరిపూర్ణంగా చేసుకున్న వారమవుతామన్నారు. నాయకులు గోవర్ధనమ్మ, నాగలక్ష్మి, సిఐటియు నాయకులు గోవిందు, రాముడు పాల్గొన్నారు.

ఆదోని : మహిళా హక్కులను కాపాడుకునేందుకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని ఐద్వా జిల్లా కార్యదర్శి అలివేలమ్మ, నాయకులు సుజాత, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటమ్మ, ఐద్వా నాయకులు మగ్బుల్ భాను కోరారు. ఆదోనిలోని రెవెన్యూ భవన్‌లో శ్రామిక మహిళా సంఘం ఆధ్వర్యంలో వరలక్ష్మీ అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని విమర్శించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని గొప్పలు చెప్పుకుంటూ కార్యరూపం దాల్చకుండా అడుగడుగునా మోకాలు అడ్డు వేస్తూ నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. చిన్నపిల్లలు, మహిళలపై దాడులు, వేధింపులను అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళల సంక్షేమం కోసం పాటుపడతామని.. హక్కుల సంరక్షణ కోసం పని చేస్తామని ఎన్నికల సమయంలో హామీలు ఇస్తున్నారని, అధికారంలోకి రాగానే విస్మరించడం పాలకులకు పరిపాటిగా మారిందని విమర్శించారు. మద్య నిషేధం పకడ్బందీగా అమలు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దర్జాగా విక్రయిస్తూ హామీని తుంగలో తొక్కారని మండిపడ్డారు. రక్షణ చట్టాలు రూపొందించినా అమలు చేయకపోవడం వల్ల దాడులు, అఘాయిత్యాలు మితిమీరి పోతున్నాయన్నారు. హక్కుల సాధన కోసం ఉమ్మడి పోరాటాలకు మహిళలు సంసిద్ధం కావాలని కోరారు. నాయకులు పద్మ, సరోజ, సోమక్క, కరుణ, శంకరమ్మ, గీత, శ్రీదేవి, ఉమా పాల్గొన్నారు.

ఎమ్మిగనూరులో మాట్లాడుతున్న నిర్మల

రాస్తారోకో నిర్వహిస్తున్న విద్యార్థులు

రెగ్యులర్ ఉపాధ్యాయులను నియమించాలి

- ఆర్‌యుఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు రఘునాథ్
- గార్లదిన్నె విద్యార్థుల రాస్తారోకో

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

మండలంలోని గార్లదిన్నె ఎంపిపి పాఠశాలలో రెగ్యులర్ ఉపాధ్యాయులను నియమిం చాలని ఆర్‌యుఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు రఘునాథ్ కోరారు. గురువారం విద్యార్థులు, విద్యార్థి సంఘ నాయకులు కర్నూలు రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గార్లదిన్నె ఎంపిపి పాఠశాలలో రెగ్యులర్ ఉపాధ్యాయులు లేక విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని తెలిపారు. ఈ సమస్యపై జిల్లా, మండల విద్యాశాఖాధికారులకు ఎన్ని సార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని చెప్పారు. ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను వలసకు తీసుకెళ్తున్నారని తెలిపారు. రెగ్యులర్ ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు విద్యనందించాలని డిమాండ్ చేశారు. లేకపోతే కలెక్టరేట్‌ను, డిఇఒ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. గార్లదిన్నె గ్రామస్తులు తిమ్మగురుడు, నాగన్న, సీమోన్, షడ్రక్ పాల్గొన్నారు.

ఉద్యోగ మేళాతో ఉపాధి అవకాశాలు

- వైసిపి యువనేత ప్రదీప్ రెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

ఉద్యోగ మేళాతో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం అభినందనీయమని వైసిపి రాష్ట్ర యువజన విభాగం నాయకులు వై.ప్రదీప్ రెడ్డి తెలిపారు. గురువారం నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఆధ్వర్యంలో స్థానిక రాఘవేంద్ర డిగ్రీ కళాశాలలో నిరుద్యోగ యువతకు జాబ్ మేళా నిర్వహించారు. ప్రదీప్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ జాబ్ మేళాలో ప్రముఖ కంపెనీలు పేటిఎం, అమరాజా గ్రూప్, ఫ్యూజన్ మైక్రో ఫైనాన్స్, గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్, గ్రెండర్కెన్ ప్రయివేట్ లిమిటెడ్, స్కై స్క్వాడ్ ఎలక్ట్రానిక్స్ అండ్ అప్లైఇంచెస్ ప్రయివేట్ లిమిటెడ్, నవభారత్ ఫర్టిలైజర్స్, శ్రీరామ్ చిట్స్ అండ్ ఫైనాన్స్, వికాస, గ్యాస్ ఖర్మ సర్వీసెస్ ప్రయివేట్ లిమిటెడ్, వివిధ కంపెనీల్లో ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు. ప్రతేడాది పేరు పొందిన కంపెనీల్లో నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించామని చెప్పారు. ఉద్యోగ మేళాకు హాజరైన వారందరూ ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు. ఉద్యోగ మేళాకు వచ్చిన యువతకు ప్రదీప్ రెడ్డి భోజన వసతి ఏర్పాటు చేయించారు. అనంతరం పలువురు అధికారులు ప్రదీప్ రెడ్డితో పాటు అతిథులకు శాలువా, పూలమాలలు వేసి సన్మానించారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఎస్ఐ గోపినాథ్, వైసిపి మండల అధ్యక్షులు జి.భీమిరెడ్డి, సర్పంచి తెల్లబండ్ల భీమయ్య, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, ఎంపిటిసి సభ్యులు వెంకటేష్ శెట్టి, ప్రిన్సిపల్ సుబ్బరాయుడు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రదీప్ రెడ్డి

నూతన సచివాలయం ప్రారంభం

ప్రజాశక్తి - హాలహర్వి

మండలంలోని గూళ్యం గ్రామంలో నూతన సచివాలయాన్ని వైసిపి ఆలూరు ఇన్‌చార్జ్ బి.విరుపాక్షి గురువారం ప్రారంభించారు. అనంతరం పలు గ్రామాల్లో సమావేశాలు నిర్వహించారు. గూళ్యం, సిద్ధాపురం, బల్లూరు, జె.హోసల్లి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి గడపకూ సంక్షేమాన్ని అందించారని తెలిపారు. సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. తనను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు. కురువ కార్పొరేషన్ డైరెక్టర్ బజారప్ప, మండల కన్వీనర్ రామిరెడ్డి, మల్లికార్జున, జనార్ధన్ నాయుడు పాల్గొన్నారు.

సచివాలయాన్ని ప్రారంభిస్తున్న విరుపాక్షి

రాఘవేంద్రుని సన్నిధిలో కర్ణాటక హైకోర్టు జడ్జి

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన శ్రీరాఘవేంద్రస్వామిని కర్ణాటక హైకోర్టు జడ్జి జ్యోతి ములిమణి గురువారం దర్శించుకున్నారు. దర్శనార్థం ఆలయం చేరుకున్న ఆమెకు శ్రీమఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపి.నరసింహమూర్తి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రుని మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. ఎస్ఐ గోపినాథ్ ఆమెకు సిబ్బందితో కలిసి తగిన భద్రత కల్పించారు.

ఆలయ ప్రాంగణంలో ఉన్న జడ్జి

రాఘవేంద్రుని సన్నిధిలో సీతారామిరెడ్డి

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన శ్రీరాఘవేంద్రస్వామిని టిటిడి పాలకమండలి సభ్యులు వై.సీతారామిరెడ్డి గురువారం దర్శించుకున్నారు. దర్శనార్థం ఆలయం చేరుకున్న ఆయనకు శ్రీమఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపి.నరసింహమూర్తి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రుని మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. విశ్రాంత తహశీల్దార్ వర్మ, ఎస్ఐ గోపినాథ్, వైసిపి మండల అధ్యక్షులు జి.భీమిరెడ్డి, సర్పంచి తెల్లబండ్ల భీమయ్య ఉన్నారు.

నిధుల దుర్వినియోగంపై ఆగ్రహం

- పట్టణాభివృద్ధిపై దృష్టి సారించాలని కౌన్సిలర్ల హితవు

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని మున్సిపాలిటీలో నిధుల దుర్వినియోగం జరుగుతోందని, ఇలా అయితే ఎప్పుడు అభివృద్ధి అవుతుందో అధికారులకే తెలియాలని కౌన్సిలర్లు రఘునాథ్ రెడ్డి, బాలాజీ మండిపడ్డారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో సమావేశ హాలులో ఛైర్మన్ శాంత అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. అంతకుముందు కొత్తగా బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి కౌన్సిలర్లకు పరిచయం చేసుకున్నారు. అజెండా ప్రవేశపెట్టగానే అందులోని కొన్ని అంశాల పట్ల కౌన్సిలర్లు అభ్యంతర వ్యక్తం చేశారు. సెల్ ఫోన్లు అందుబాటులో ఉండగానే వాకీటాకులు కొనుగోలు చేసి అప్పట్లో మున్సిపల్ నిధుల దుర్వినియోగానికి అవకాశం కల్పించారని, వాటిని వాడకుండా నిరుపయోగంగా ఉంచారని మండిపడ్డారు. వాటి మరమ్మతుల కోసం మళ్లీ రూ.లక్షలు వెచ్చించడమేమిటని అభ్యంతరం తెలిపారు. జిరాక్స్ మిషన్లు మూడు ఉన్నాయని, వాటికి మరమ్మతులు చేసి వినియోగంలోకి తెస్తే రూ.లక్షలు ఆదా చేసిన వారవుతామని అధికారులకు సూచించారు. చెత్త తరలించే వాహనాలు నిరుపయోగంగా ఉంచడం వల్ల తుప్పు పట్టి పాడవుతున్నాయని, వాటిని షెడ్డులో ఉంచాలని కోరారు. పట్టణంలో ఎక్కడ చూసినా పైపులైను లీకు వల్ల తాగునీరు వృథా అవుతోందని, శాశ్వత మరమ్మతులు చేయించలేరా అంటూ ప్రశ్నించారు. మున్సిపల్ ఇంజినీర్ వెంకట చలపతి రెడ్డి మాట్లాడుతూ... పైపులు జాయింట్ ఉన్న చోట లీకు అవుతున్నాయని, అలాంటి వాటిని గుర్తించి సమస్య పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. 1వ వార్డు కౌన్సిలర్ పార్వతి మాట్లాడుతూ... వాల్మీకి నగర్‌లో సామూహిక మరుగుదొడ్డి నిర్మించారని, నీటి సౌకర్యం లేకపోవడం వల్ల మహిళలు ఇబ్బందులు పడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కౌన్సిలర్ ఉస్మాన్ మాట్లాడుతూ... రంజాన్ మాసం ప్రారంభమవుతోందని, మసీదుల వద్ద పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని కోరారు. కమిషనర్ రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ... మసీదు పరిసరాల్లో డస్ట్ బిన్ ఏర్పాటు చేయిస్తామని, ఎప్పటికప్పుడు శుభ్రం చేయించే కార్యక్రమం నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. కౌన్సిలర్ బాలాజీ మాట్లాడుతూ... తెల్లవారుజామున 3 గంటలకు నీరు వదలడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సమయం మార్చించాలని కోరారు. కౌన్సిలర్ రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ... హౌసింగ్ బోర్డులో ఓవర్‌హెడ్ ట్యాంకు ఉన్నప్పటికీ నీరు ప్రెజర్ లేకపోవడంతో కొందరికి నీరు దొరకడం లేదని, పరిశీలించి సమస్యను పరిష్కరించాలని కోరారు. కమిషనర్ రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ... పట్టణాభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ నరసింహులు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ హరినాథ్, ఆర్ఐ అస్లాం బాష, కౌన్సిలర్లు ఫయాజ్, చలపతి, చిన్న, లక్ష్మి, కీర్తన, సందీప్ రెడ్డి, లోకేశ్వరి, భారతి, లక్ష్మి, రాజేశ్వర్ రెడ్డి, లక్ష్మీదేవి, సునీత, సీనియర్ అసిస్టెంట్ చంద్రమోహన్ ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్లు

గ్రామీణుల్లో చైతన్యం కోసం..

విద్యావంతులు ముందుకు రావాలి

- డాక్టర్ శాంతి జ్యోతి, ఎంవిఐ శిశిర దీప్తి

ప్రజాశక్తి - ఆదోని

గ్రామీణ, నిరక్షరాస్య మహిళా లోకాన్ని చైతన్యపరచి సాధికారత వైపు నడిపించే బాధ్యత విద్యావంతులైన మహిళలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్య అతిథులు డాక్టర్ శాంతి జ్యోతి, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శిశిర దీప్తి తెలిపారు. గురువారం ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో కళాశాల మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. యుక్త వయస్సు అమ్మాయిలు ప్రేమ, ఇతర వ్యాపకాలకు దూరంగా ఉండి తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. అనంతరం కళాశాల ఛైర్మన్ డాక్టర్ విజయ లక్ష్మి అధ్యక్షతన ముఖ్య అతిథులను సన్మానించారు. ఛైర్మన్ విట్టా సతీష్, కరస్పాండెంట్ దైవాధీనం రెడ్డి, మేనేజ్‌మెంట్ సభ్యులు సత్య నారాయణ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ సురేష్ పాల్గొన్నారు.

గోనెగండ్ల : మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించినప్పుడే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని ఎంఇఒలు రామాంజనేయులు, నీలకంఠ, యుటిఎఫ్ మండల సహాధ్యక్షులు బి.ఉమ, స్వర్ణలత తెలిపారు. గోనెగండ్లలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా యుటిఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో మహిళా సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వారు హాజరయి మాట్లాడారు. ప్రతేడాది మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నారని పేర్కొన్నారు. మహిళలకు ప్రభుత్వాలు కల్పిస్తున్న హక్కులను అందరూ సక్రమంగా వినియోగించుకుంటే సమాజంలో మహిళలు ఉన్నతస్థానంలో ఉంటారని తెలిపారు. అనంతరం మండలంలో విద్యావ్యాప్తికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులు స్వర్ణలత, దుర్గ, రమాదేవి, రంగమ్మ, శాంతకుమారిని యుటిఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. మహిళా ఉపాధ్యాయులు లలిత, రాజేశ్వరి, శాంతిబాయి, సాహెరాభాను, సుజిత, నాగలక్ష్మి, అర్షాన్, ఉమ, దుర్గ, యుటిఎఫ్ నాయకులు నరసింహులు, చంద్రపాల్, మద్దిలేటి, నాగేశ్వరరావు, తిరుమలేష్ పాల్గొన్నారు.

ఆలూరు : సమాజంలో మహిళలకు ప్రాధాన్యత ఇచ్చినప్పుడే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జ్ఞానేశ్వర్ తెలిపారు. గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో మహిళా సాధికారత కో ఆర్డినేటర్ ఆర్.సుశీల సదస్సు ప్రారంభించారు. ముందుగా మహిళా అధ్యాపకులను శాలువా, పూలమాల వేసి సన్మానించారు. వైస్ ప్రిన్సిపల్ మాధవి, రాఘవేంద్ర, చిరంజీవి, ముద్దప్ప, రికార్డు అసిస్టెంట్ శేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదోనిలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అధికారులు

గోనెగండ్లలో మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న యుటిఎఫ్ నాయకులు

'వేదవతి' నిర్మాణాన్ని పూర్తి చేయాలి

- వేదవతి రిజర్వాయర్ సాధన సమితి సభ్యులు

ప్రజాశక్తి-ఆలూరు

జిల్లా పశ్చిమ ప్రాంత వాసులు, ఆలూరు నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛ వేదవతి రిజర్వాయర్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని వేదవతి రిజర్వాయర్ సాధన సమితి సభ్యులు కోరారు. గురువారం సమితి ఆధ్వర్యంలో గూళ్యం నుంచి ఆలూరుకు పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రకు టిడిపి నాయకులు ఎల్లార్తి మల్లికార్జున సంపూర్ణ మద్దతు తెలిపారు. హాలహర్వి మండలం గూళ్యం గ్రామం నుంచి ప్రాంభమైన పాదయాత్ర హాలహర్వి, కురవల్లి, అగ్రహారం మీదుగా ఆలూరు తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుంది. ఎన్నికల డిటి గుండాల్ నాయక్, ఆర్ఐ బసవన్న గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. సాధన సమితి సభ్యులు ఎల్లార్తి అర్జున్, సురేంద్ర, చంద్రతో పాటు టిడిపి నాయకులు ఎల్లార్తి మల్లికార్జున మాట్లాడుతూ... వేదవతి నదికి గత టిడిపి హయాంలో రూ.2 వేల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. వైసిపి ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ అంటూ రూ.1600 కోట్లకు కుదించి పనులను ఆర్భాటంగా మొదలు పెట్టి నిధుల్లేక గుత్తేదారు నిర్మాణ పనులు ఆపేశారని చెప్పారు. ప్రభుత్వం పెండింగ్ బిల్లులు విడుదల చేసి నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. 8 టిఎంసిలతో నిర్మించి ఆస్పరి మండలానికి కూడా సాగు, తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. నగరడోన రిజర్వాయర్‌కు పెండింగ్ నిధులను విడుదల చేసి నిర్మాణం పూర్తి చేయాలని కోరారు.

వినతిపత్రం అందజేస్తున్న సాధన సమితి సభ్యులు

భూసర్వేలో అవకతవకలు అరికట్టాలి

- బాధితుడు వడ్డే బతకన్న

ప్రజాశక్తి - నందవరం

కనకవీడు పేటలో నిర్వహించిన భూసర్వేలో అవకతవకలను అరికట్టాలని బాధితుడు వడ్డే బతకన్న గురువారం కోరారు. ఆయన వివరాల మేరకు... జగనన్న భూసర్వే పథకంలో భాగంగా మండలం కనకవీడు పేట గ్రామానికి చెందిన వడ్డే బతకన్నకు 415 సర్వే నెంబర్‌లో గత ప్రభుత్వం ఇచ్చిన కొంత భూమిని 40 ఏళ్లుగా సాగు చేస్తున్నారు. సాగులో ఉన్న ప్రభుత్వ భూమి అవకతవకల సర్వే వల్ల 35 సెంట్ల భూమి కోల్పోయారు. జగనన్న భూసర్వే చేపట్టిన అధికారులు అక్కడ ఎవరు సాగులో ఉన్నారని, ఎవరు భూమి లేని రైతులని తెలుసుకోకుండా భూ సర్వేను అడ్డగోలుగా చేపట్టి చేతులు దులుపుకున్నారు. బతకన్న తోటి రైతులకు డికెటి పట్టా ఇచ్చారు. 415 సర్వే నెంబర్‌లో ఉన్న 35 సెంట్ల భూమిని కోల్పోయిన తనకు కూడా డికెటి పట్టా ఇవ్వాలని బతకన్న కోరగా విఆర్ఒ స్పందించలేదు. ఎటువంటి పరిశీలన చేయకుండా భూ సర్వే చేపట్టారని, రైతులకు న్యాయం చేయకపోవడం సిగ్గుచేటని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కురుమూర్తి మండిపడ్డారు. గ్రామ సభలు నిర్వహించి జగనన్న భూ సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన విఆర్ఒ విఫలమయ్యారని అఖిల భారత వడ్డే ఓబన్న సేవాసమితి జిల్లా ఉపాధ్యక్షులు చిన్న బడేసాబ్ విమర్శించారు. రైతుకు న్యాయం జరిగేలా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పెద్దయ్య తెలిపారు. లాయర్ ఉరుకుందు, బిజెపి నాయకులు శ్రీనివాసులు, రాజు, సంపంగి శివకృష్ణ, మణి, సురేష్, మల్లికార్జున రైతు బతకన్నకు మద్దతు తెలిపారు.

కాంట్రాక్టు పారిశుధ్య ఆటోడ్రైవర్ మృతి

ప్రజాశక్తి - హోళగుంద

హోళగుంద పంచాయతీ కాంట్రాక్టు పారిశుధ్య ఆటోడ్రైవర్ మల్లికార్జున గురువారం మృతి చెందినట్లు గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ తెలిపారు. ఆయన వివరాల మేరకు... మృతుడు మల్లికార్జున శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శనానికి వెళ్లారు. అక్కడ అనారోగ్యానికి గురయ్యారు. బంధుమిత్రులు ఆస్పత్రిలో చేర్పించగా వైద్య చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందారు. మృతునికి భార్య శశికళ, రెండేళ్ల కుమారుడు దివాకర్ ఉన్నారు. సర్పంచి చలవాది రంగమ్మ, గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్, సర్పంచి తనయుడు పంపాలు మల్లికార్జున మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు.

వ్యక్తిపై కత్తితో మహిళ దాడి

ఆదోని : స్థలం విషయంలో తగాద జరుగుతుండగా ఓ మహిళ వ్యక్తిపై కత్తితో దాడి చేసిన సంఘటన ఆదోనిలోని రాయనగర్‌లో గురువారం చోటు చేసుకుంది. బాధితుడు చిట్టిబాబు మాట్లాడుతూ... పదేళ్ల క్రితం ప్లాట్లు వేసి స్థలాన్ని నిందితురాలు అనురాధ తల్లిదండ్రులు విక్రయించారని తెలిపారు. అమ్మిన స్థలంలో తమ స్థలం ఉందని అడిగామని చెప్పారు. అనురాధ తనపై కత్తితో దాడి చేశారని తెలిపారు. గమనించిన స్థానికులు చిట్టిబాబును ఆదోని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అనురాధను అదుపులోకి తీసుకొని పోలీసులు విచారణ చేపట్టారు. స్థలం వివాదం విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం చూపలేదని, తమ స్థలాన్ని అక్రమంగా లాక్కున్నారని నిందితురాలైన అనురాధ తరపు బంధువులు తెలిపారు.

దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి : కెవిపిఎస్

ఆదోని : దళిత మహిళపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు మునిస్వామి, తిక్కప్ప డిమాండ్ చేశారు. గురువారం ఆదోని ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న జయమ్మను కెవిపిఎస్ నాయకుల బృందం పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దాడి జరిగి మూడు రోజులైనా నిందితులపై కేసు నమోదు చేసి, అరెస్టు చేయడంలో పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించా రు. జయమ్మపై దాడి చేసిన పురుషోత్తం రెడ్డి, గుండమ్మ, ఏసు, చిన్న ఈరమ్మతో పాటు కుల దురహంకార దాడికి ప్రయత్నించిన అందరిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే జిల్లావ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

చలివేంద్రం ప్రారంభం

హోళగుంద : హోళగుంద జూనియర్ కళాశాల దగ్గర ఎస్ఎస్‌వి ఆధ్వర్యంలో గురువారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా యువ నాయకులు ఎస్‌కె.గిరి మాట్లాడారు. ఈ ఏడాది వేసవిలో ఎండలు తీవ్రంగా ఉన్నాయని తెలిపారు. ఆదోని, ఎల్లార్తి రోడ్డులో ప్రయాణికులు ఎక్కువగా తిరుగుతుంటారని, విద్యార్థులు కూడా పరీక్షలు రాస్తున్నారని చెప్పారు. అందరికీ అందుబాటులో ఉండే విధంగా ప్రతేడాది చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వైసిపి నాయకులు శేషప్ప, ఎంపిటిసి ఈరప్ప, కో కన్వీనర్ రవి, మరిమల్ల, మంజునాథ్ గౌడ్, గాదిలింగ, పంపా, చిన్న మంజు, నరిగాళ్లప్ప పాల్గొన్నారు.

కోలుకోలేక రైతు మృతి

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలోని గుడిమిరాళ్ల గ్రామానికి చెందిన రైతు నల్లబోతుల నరసింహ (38) కర్నూలు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక గురువారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల మేరకు... వ్యవసాయంలో రెండేళ్లుగా పంటల దిగుబడి సరిగ్గా లేక, పెట్టిన పెట్టుబడులు కూడా రాలేదు. అప్పులెలా తీర్చాలో తెలియక రైతు నరసింహ మనోవేదనకు గురై బుధవారం రాత్రి పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. అపస్మారక స్థితికి చేరుకోవడంతో కుటుంబ సభ్యులు కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ కోలుకోలేక మృతి చెందారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కుటుంబ పెద్దను కోల్పోవడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ADONI MUNICIPALITY
Roc.No.37/2023-24-E1 e-procurement Short Tender Notice Dated : 05-03-2024.
Invites Tender Notice under GGMP Funds and General Funds
Down loading Start date and Time : 07.03.2024 @ 5.00 PM
Down loading End date and Time : 11.03.2024 @ 3.00 PM
For further details the tenderer may visit e-procurement platform on www.tender.apeprocurement.gov.in. or Cell No.98499 06650
Commissioner, Adoni Municipality.

97,254 మందికి 'చేయూత'

అక్కచెల్లెమ్మల ఖాతాలో రూ.182.35 కోట్లు జమ : కలెక్టర్ కె.శ్రీనివాసులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

వైఎస్సార్ చేయూత పథకం కింద జిల్లాలో 97,254 అక్క చెల్లెమ్మలకు వరుసగా నాలుగో విడత ఆర్థిక సాయంగా రూ.182.35 కోట్లు జమ చేశామని జిల్లా కలెక్టర్ కె.శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం అనకాపల్లి జిల్లా కశింకోట మండలం పిసినికాడ గ్రామం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి వైఎస్సార్ చేయూత పథకం ద్వారా రాష్ట్రంలోని 26,98,931 మంది అక్క చెల్లెమ్మలకు వరుసగా నాలుగో విడత ఆర్థిక సాయంగా రూ.5,060.49 కోట్లు నగదు మొత్తాన్ని బటన్ నొక్కి వారి ఖాతాల్లో నేరుగా జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని నంద్యాల కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ కె.శ్రీనివాసులు, ప్రభుత్వ మైనార్టీ సలహా దారులు హబీబుల్లా, రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ సునీత అమృత్‌రాజ్, బెస్త సంక్షేమ సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, ఏపీఎస్పీడిఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, డిఆర్డిఎ శ్రీధర్ రెడ్డి, లబ్దిదారులు పాల్గొని వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తోన్న వైఎస్సార్ చేయూత పథకం ఆర్థిక సహాయాన్ని అక్క చెల్లెమ్మలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇదే కాక ఆసక్తి కనబరిచిన అక్కచెల్లెమ్మలకు సాంకేతిక, బ్యాంకింగ్, మార్కెటింగ్ కంపెనీలతో టయప్ ద్వారా సహకారం అందించనున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 14 రోజుల పాటు పండగ వాతావరణంలో వైఎస్సార్ చేయూత కార్యక్రమం జరుగుతుందన్నారు. నంద్యాల జిల్లాలోని ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 15,404 మంది లబ్ధిదారులకు రు.28.88 కోట్లు, బనగానపల్లిలో 16,435 మందికి రూ.30.82 కోట్లు, డోన్‌లో 15,166 మందికి రూ.28.44 కోట్లు, నందికొట్కూర్‌లో 17,055 మందికి రూ.31.98 కోట్లు, నంద్యాలలో 14,308 మందికి రూ.26.83 కోట్లు, పాణ్యంలో 5,573 మందికి రూ.10.45 కోట్లు, శ్రీశైలంలో 13,313 మందికి రూ.24.96 కోట్లు నేరుగా జమ చేశామన్నారు. ప్రభుత్వ మైనారిటీ సంక్షేమ అభివద్ధి సలహాదారు మాట్లాడుతూ వైయస్సార్ చేయూత ద్వారా పొందే డబ్బులు ఉపయోగించుకోవడంలో అక్కచెల్లెమ్మలు పూర్తి స్వేచ్ఛ ఒకవైపు ఇస్తూ దీన్ని చిన్న, మధ్య తరహా వ్యాపారాలను నడుపుకోవడానికి, ఇతర అవసరాలకు, జీవనోపాధి కార్యక్రమాలకు వినియోగించుకునేందుకు వెసులుబాటు కల్పిస్తుందని తెలిపారు. ఆనంతరం ముఖ్య అతిథులు లబ్ధిదారులకు మెగా చెక్కును అందజేశారు.

సమస్యలతో సతమతం

- మహిళలను వేధిస్తున్న ఇబ్బందులు
- నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

అన్నింటా సమాన హక్కులు ఉండాలని చెబుతున్నా 'ఆమె' సమస్యలతో సతమతం అవుతోంది. మహిళలను పలు ఇబ్బందులు వేధిస్తున్నాయి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల సమస్యలపై కథనం...

గత కొన్ని సహస్రాబ్దాలుగా మహిళలు మార్పులకు దూరంగా ఉన్నారు. పురాతన కాలం నుండి మధ్యయుగ కాలంలో భారతదేశంలో పురుషులు, మహిళలు ఇద్దరికీ సమాన హక్కులను అనేక మంది సంస్కర్తలు ప్రోత్సహించారు. అయితే మహిళలు అత్యాచారం, యాసిడ్ దాడులు, వరకట్న హత్యలు, బలవంతపు వ్యభిచారం వంటి హింసను నిరంతరం ఎదుర్కొంటున్నారు. ఆధునిక భారతదేశంలో సతి, జౌహర్ మరియు దేవదాసి పద్ధతులు నిషేధించబడ్డాయి. అయినప్పటికీ, సమాజంలో స్త్రీల మధ్య హింసకు కారణమయ్యే ఈ పద్ధతులు మారుమూల ప్రాంతాల్లో ఇప్పటికీ వాడుకలో ఉన్నాయి. భారతదేశంలోని మహిళల ప్రస్తుత స్థితి అనేక సవాలక్ష సమస్యలను ఎదుర్కొంటోంది. మహిళా, శిశు అభివృద్ధి శాఖ నివేదిక ప్రకారం భారతదేశంలో దాదాపు 70 శాతం మంది మహిళలు గహ హింసకు గురవుతున్నారు. వరకట్న వ్యవస్థ అనేది భారతదేశంలోని ఆర్థిక వ్యవస్థ, ఇది వధువు కుటుంబంపై ఆర్థిక

ఫొటో : - డాక్టర్ సుబ్రహ్మణ్యం

భారంగా మారింది. దిగువ తరగతి కంటే పై తరగతి కుటుంబం వరకట్న వ్యవస్థలో నిమగ్నమై ఉండే అవకాశం ఉంది. ఆధునిక భారతదేశంలో వరకట్నం ఒక సామాజిక విపత్తుగా మారింది. ఆ ఆచారం కారణంగా మహిళలు అనేక రకాల అఘాయిత్యాలకు, వేధింపులకు గురవుతున్నారు, వాటిలో అత్యంత క్రూరమైన, అమానవీయమైనది వరకట్న హత్య. ఉన్న ప్రాంతాల్లో ఉపాధి లేకపోవడం వల్ల మహిళలు దూర ప్రాంతాలకు పని కోసం వెళ్లాల్సి వస్తోంది. పని ప్రదేశాల్లోనూ మహిళలు వేధింపులకు గురవుతున్నారు. మద్యం రక్కసి వల్లే మహిళలపై దాడులు, వేధింపులు పెరిగిపోయాయని మహిళా సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మార్చి 8నే మహిళా దినోత్సవం ఎందుకు..?

1908లో న్యూయార్క్ నగర వీధుల్లో తమ హక్కుల సాధన కోసం వేలాది మంది మహిళా కార్మికులు నిర్వహించిన వీరోచిత పోరాటానికి గుర్తుగా మార్చి8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రకటించారు. సుమారు 15 వేల మంది మహిళలు మహిళాహక్కుల ఉద్యమ నేత క్లారా జెట్కిన్ నేతత్వంలో ఈ ఉద్యమంలో పాల్గొన్నారు. దీంతో పాటు మహిళలు ఓటు వేయాలనే డిమాండ్ను కూడా ఇందులో చేర్చారు. కఠినమైన పని పరిస్థితులు, ఎక్కువ పని గంటలు, తక్కువ వేతనాలకు వ్యతిరేకంగా ఈ నిరసన సాగింది. ఆ మహిళల జ్ఞాపకార్థం 1909 ఫిబ్రవరి 28న అమెరికాలో తొలిసారిగా మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. 1909లో సోషలిస్ట్ పార్టీ ఆఫ్ అమెరికా మహిళా దినోత్సవాన్ని జరుపుకోవాలని ప్రకటించింది. 1917లో మొదటి ప్రపంచ యుద్ధంలో, రష్యా మహిళలు శాంతి ఉద్యమం చేపట్టారు. దీంతో రష్యా 'చక్రవర్తి నికోలస్' తన పదవికి రాజీనామా చేశాడు. మహిళలకు ఓటు హక్కు కూడా లభించింది. ఈనేపథ్యంలోనే యూరోప్ మహిళలు మార్చి 8న శాంతి కార్యకర్తలకు మద్దతుగా ర్యాలీలు చేపట్టారు. ఈ ఉద్యమాల ఫలితానే 1975లో ఐక్యరాజ్యసమితి మార్చి 8ని 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం'గా ప్రకటించింది.

విధులు సక్రమంగా నిర్వహించాలి : జెసి

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైలంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భక్తులకు కోసం చేపట్టిన ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా అప్పగించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్‌కుమార్ రెడ్డి జోనల్ అధికారులను ఆదేశించారు. గురువారం దేవస్థానం కమాండ్ కంట్రోల్ రూమ్‌లో బ్రహ్మోత్సవ ఏర్పాట్లలో భాగంగా శ్రీశైల దేవస్థానం కార్యనిర్వహణాధికారి పెద్దిరాజు, ఆత్మకూరు డిఎస్పీ శ్రీనివాస రావులతో కలిసి అన్ని జోనల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత సమావేశంలో అప్పగించిన విధులపై ఆరా తీస్తూ చేపట్టిన ఏర్పాట్లలో లోటుపాట్లను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా అన్ని సెక్టర్లలో పారిశుధ్యలోపం కనిపిస్తోందని, మరింత పారిశుధ్య సిబ్బందిని పెంచి షిఫ్టు పద్దతిలో 24 గంటలపాటు పారిశుధ్య పనులను ముమ్మ రంగా చేపట్టాలని డిపిఓను ఆదేశించారు. భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ చేసే కేంద్రాల వద్ద భోజన ప్లేట్లను చెత్తకు ఒడీలలో వేసేందుకు ఏర్పాటు చేసుకోవాలన్నారు. తాగునీటి కోసం ఏర్పాటు చేసిన ట్యాంకుల వద్ద పాదయాత్ర భక్తులు స్నానాలు చేసి రోడ్ల మీద నీరు ప్రవహించకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేయాలని దేవస్థానం ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు, సంబంధిత జోనల్ అధికారులను ఆదేశించారు. పాలధార –పంచధార, హటకేశ్వరం ప్రదేశాలలో ఏర్పాటు చేసిన షాపులను వెంటనే తొలగించే ఒదుకు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. శ్రీశైలంలోని అన్ని జోన్లలో సంబంధిత సెక్టారు అధికారులు క్షుణ్ణంగా తిరిగి పారిశుధ్యం, పార్కింగు, తాగునీటికి ఇబ్బంది లేకుండా లోపాలను గుర్తించి మెరుగు పరుచు కోవాలన్నారు. ఏ ఒక్క హోటల్‌లో ధరల పట్టిక కనపడడం లేదని, సాయంత్రంలోగా నిర్ణీత విక్రయ ధరల పట్టికలను తప్పనిసరిగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లై, విజిలెన్స్ అధికారులను ఆదేశిం చారు. అలాగే ఆహారపదర్థాల నాణ్యతపై

మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి

పరిశీలించాలని ఫుడ్ సేఫ్టీ అధికారులను ఆదేశించారు. శ్రీశైల ప్రధాన ద్వారం నుంచి బస్టాండ్ వరకు రోడ్ల వెంబడి తాత్కాలిక దుకాణాలు, రోడ్ల వెంట అమ్ముకునే చిరు వ్యాపారస్తులు రహదారికి అడ్డం లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీస్, జోనల్ అధికారులను జెసి ఆదేశించారు. పాతాళగంగ ఘాట్ వద్ద బ్యారికేడింగును మరింత పెంచి భద్రతా చర్యలు చేపట్టాలని మత్స్యశాఖ, ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. స్వామిఅమ్మవార్ల దర్శనార్థమై క్యూకాంప్లెక్స్, క్యూలైన్లలో వేచివుండే భక్తులకు అల్పాహారం, మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. గురువారం రోజు లక్ష మంది భక్తులు వస్తారనే అంచనా ఉందని, మహాశివరాత్రి పర్వదినం రోజున మరింత అధికసంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని, అందుకు తగ్గ ఏర్పాట్లు చేసుకో వాలని సంబంధిత అధికారులను జెసి ఆదేశించారు. ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా కంట్రోల్ రూముకు సమాచారం అందించి సంబం ధిత అధికారులను అప్రమత్తం చేసి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

గజ వాహనంపై స్వామి అమ్మవార్లు

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల క్షేత్రంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో ఏడో రోజు గురువారం గజవాహనంపై స్వామి అమ్మవార్లు ప్రధాన వీధులలో ఊరేగుతూ గ్రామోత్సవంలో భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా స్వామి అమ్మ వార్లకు ఉదయం నుండి రాత్రి వరకు ప్రత్యేక పూజలు, మండపారాధనలు, రుద్రహెూమం, చండీశ్వర పూజ, అర్చనలు వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. సాయంకాలం ఆలయ ప్రాంగణంలోని అక్కమహాదేవి అలంకారం మండపంలో గజవాహనాన్ని ప్రత్యేకంగా అలంకరించి స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఏర్పాటు చేసి విశేష పూజలు చేశారు. పూజల అనంతరం గజవాహనంపై ఉన్న స్వామి అమ్మవార్లను వివిధ రకాల నృత్య కళాకారులు, విద్యుత్ దీపాల అలంకరణల మధ్య ఆలయ రాజగోపురం ద్వారా ప్రధాన వీధుల్లోకి ప్రవేశింపజేశారు. రథశాల వద్ద మరోసారి ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి నుండి నంది గుడి, బయలు వీరభద్ర స్వామి, అక్కడి నుండి ఆలయంలోకి ప్రధాన వీధుల్లో వైభవంగా వేలాదిమంది భక్తుల మధ్య గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవంలో చెక్కభజన, కోలాటం వంటి వివిధ రకాల నృత్య ప్రదర్శన కళాకారులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

గజవాహనంపై గ్రామోత్సవంలో భక్తులకు దర్శనమిస్తున్న స్వామి అమ్మవార్లు

శ్రీశైలంలో నేడు : క్షేత్రంలో జరుగుతున్న మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో నేడు మహాశివరాత్రి సందర్భంగా ఉదయం నుండి సాయంత్రం వరకు స్వామిఅమ్మ వార్లకు ప్రత్యేక పూజలు యధావిధిగా నిర్వహిస్తారు. సాయం కాలం 5 గంటలకు ప్రభోత్సవం కార్యక్రమాన్ని ప్రధాన వీధిలో నిర్వహిస్తారు. ఆ తర్వాత నంది వాహన సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి పది గంటల నుండి స్వామివారికి లింగోద్భవ కాల మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, ఆ తర్వాత పాగాలంకరణ కార్యక్రమం, రాత్రి 12 గంటలకు స్వామి అమ్మ వార్లకు కళ్యాణోత్సవం వైభవంగా జరుగుతుంది.

మాట్లాడుతున్న శిల్పా నాగిని రెడ్డి

చదువే పెద్ద ఆస్థి : శిల్పా నాగిని రెడ్డి

- భారతి పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ప్రజాశక్తి - నంద్యాల అర్బన్ : పిల్లలకు ఏదైనా ఆస్థి ఇవ్వగలమంటే అది ఒక్క చదువు మాత్రమేనని శిల్పా మహిళా బ్యాంక్ చైర్మన్ శిల్ప నాగిని రెడ్డి అన్నారు. గురువారం స్థానిక శ్యామ్ నగర్‌లోని భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శిల్పా మహిళా బ్యాంక్ చైర్మన్ శిల్ప నాగిని రెడ్డి, మిర్యాల లక్ష్మి, భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ ఎం.అనిత, భారతి గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల చైర్మన్ నాగేశ్వరావు హాజరయ్యారు. భారతి గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల చైర్మన్ మాట్లాడుతూ ఒక ఇంటిలో దీపం వెలగాలంటే చదువుకున్న విద్యార్థి వల్లే అవుతుందన్నారు. భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్ గురించి భయపడాల్సిన అవసరం లేదని, మంచి స్థాయిలో ఉంచడానికి కృషి చేస్తామన్నారు. పిల్లలు, తల్లిదండ్రులు ఎంతో ఆనందంగా ఆటలపోటీల్లో పాల్గొన్నారు.

ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల పట్టణంలోని బాల అకాడమీ సిల్వర్ ఓక్స్ పాఠశాలలో మహిళా దినోత్సవం ముందస్తు వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన కార్యక్రమాలు ఆకర్షణీయంగా నిలిచాయి. బాలా అకాడమి విద్యాసంస్థల అభినేత్రి ప్రిన్సిపల్ మాధవీలతను మహిళా దినోత్సవ సందర్భంగా ఘనంగా సన్మానించారు. అనంతరం మాధవీ లత మాట్లాడుతూ మహిళ తల్లిగా, చెల్లిగా, అక్కగా, గురువుగా, జీవితంలో అడుగడుగునా తోడై ఉండి అందరికీ ధైర్యాన్ని అందిస్తుందని తెలిపారు. ప్రిన్సిపల్ మాధవీ లత, రవీంద్ర కుమారుడు షణ్ముఖ చరణ్ 'మాతృమూర్తికి పాదాభివందనం' చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరినీ అలరించింది.

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ మాధవి లత

60 పక్కా గృహాల నిర్మాణం పూర్తి

- లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే శిల్పా

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణం 1వ వార్డు పరిదిలోని పీవీనగర్, హరిజనవాడలో ఆర్‌డిటి సంస్థ ఆర్థిక సహకారం, హౌసింగ్ బోర్డు లోన్ ద్వారా కట్టించిన 60 పక్కా గృహాలను లబ్దిదారులకు ఎమ్మెల్యే శిల్పారవిచంద్ర కిషోర్ రెడ్డి గురువారం అందజేశారు. అలాగే హరిజనపేటలో 250 మందికి 2.5 సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇళ్ల స్థలాల లబ్ధిదారులు ఆర్‌డిటి ద్వారా అందిస్తున్న ఆర్థిక సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని, త్వరలో ఇళ్ల నిర్మాణాలను చేపట్టాలని కోరారు. హరిజనపేట అంటే శిల్పాకుటుంబానికి అడ్డా అన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్‌న్ మభూన్నిసా, వైస్ చైర్మన్ పామ్ షావలి, తహశీల్దార్, దేశం సుధాకర్ రెడ్డి, వార్డు నాయకులు, మాజీ కౌన్సిలర్స్ మునయ్య, కన్నమ్మ, ఎర్రన్న, తిమ్మరాజు, ఓబులేసు, బాబు, జయకుమార్, మధు బాబు, సాయిబాబా, బోడెన్న, అర్జున్, శేఖర్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శిల్పా తదితరులు

ముగిసిన విగ్రహ ప్రతిష్ట వేడుకలు

ప్రజాశక్తి రుద్రవరం

మండలంలోని ఆలమూరు గ్రామంలో కొలువైన లక్ష్మీదేవి, చెన్నకేశవ ,లక్ష్మీ నరసింహ స్వామి ధ్వజ స్తంభ విగ్రహ ప్రతిష్ట వేడుకలు గురువారం ఘనంగా ముగిశాయి. ఆలయ కార్య నిర్వహణ అధికారి సాయి జయచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో మండల సచివాలయ కన్వీనర్ పాణ్యం నాగేష్, సర్పంచ్ పాణ్యం లక్ష్మీదేవి, దేవాలయ కమిటీ చైర్మన్ శూలం ప్రభాకర్ తదితరులు భక్తిశ్రద్ధలతో ధ్వజస్తంభ విగ్రహ ప్రతిష్ట వేడుకల్లో పాల్గని పూజలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల శాఖ సలహాదారు గంగుల ప్రభాకర్ రెడ్డి, పుట్టాలమ్మ క్షేత్రం చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, వైసీపీ నాయకులు పాణ్యం చంద్ర, మాజీ సర్పంచ్ జయరాముడు, పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు ధ్వజస్తంభ విగ్రహ ప్రతిష్ట వేడుకల్లో పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ట వేడుకలు నిర్వహిస్తున్న నిర్వాహకులు

కిడ్నీ, మల్టీ స్పెషాలిటీ నూతన ఆసుపత్రి ప్రారంభం

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాలోని పద్మావతి నగర్ మెయిన్ రోడ్డులో మూత్రపిండ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ జై బాబు రెడ్డి, జనరల్ మెడిసిన్ స్పెషలిస్ట్ డాక్టర్ స్ఫూర్తి రెడ్డి దంపతులు నూతనంగా ఏర్పాటు చేసిన జై బాబు రెడ్డి కిడ్నీ, మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రినిఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి రవికృష్ణ గురువారం ప్రారంభించారు. అలాగే వివిధ విభాగాలను ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్.వసుధ రాణి, కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, ఐఎంఏ మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ కల్పనలు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ జై బాబు రెడ్డి, డాక్టర్ స్ఫూర్తి మాట్లాడుతూ తమ ఆసుపత్రిలో మూత్రపిండ శస్త్ర చికిత్స కోసం అత్యాధునిక పరికరాలు, మెడికల్ స్పెషాలిటీ కోసం ఐసియు విభాగం ఏర్పాటు చేశామన్నారు. అన్ని రకాల మూత్రపిండ శస్త్ర చికిత్సలు, బిపి, షుగరు, గుండె తదితర జబ్బులకు సంబంధించిన వైద్యాన్ని అందజేస్తామన్నారు. డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో అన్ని రకాల స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ విభాగాలతో, అత్యాధునిక వసతులతో ఆసుపత్రులు ఏర్పడడం ఈ ప్రాంత ప్రజలకు గొప్ప వరం లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రవికాంత్ రెడ్డి, పట్టణ వైద్యులు పాల్గొన్నారు.

నూతన ఆసుపత్రి ప్రారంభిస్తున్న డాక్టర్ రవికృష్ణ, చిత్రంలో ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ జై బాబు రెడ్డి, డాక్టర్ స్ఫూర్తి రెడ్డి, వైద్యులు వసుధ, పనీల్, కల్పన, రవికాంత్ రెడ్డి

స్వామి అమ్మవార్ల కళ్యాణానికి ముత్యాలు బహూకరణ

ప్రజాశక్తి - మహానంది

మహానంది క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా జరిగే స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవానికి 600 గ్రాముల ముత్యాలు దాతలు గురువారం బహూకరించారు. హైదరాబాద్‌కు చెందిన దేశగోని మహేశ్వరి, బోయినపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్‌గౌడ్ దంపతులు ముత్యాలను ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డికి అందజేశారు.

చంద్రబాబుతోనే యువత భవిష్యత్తు : టిడిపి

ప్రజాశక్తి - పాణ్యం

టిడిపి అధినేత చంద్రబాబుతోనే యువత భవిష్యత్తు అని పార్టీ రాష్ట్ర నాయకులు లాయర్ బాబు, రాయలసీమ విద్యార్థి యువజన సంఘాల జెఏసి నేత సురేంద్రలు అన్నారు. గురువారం పాణ్యంటోని టిడిపి కార్యాలయంలో ఈ నెల 12న జరిగే కర్నూలు నగరంలోని దేవి ఫంక్షన్ హాల్ జరిగే రాయలసీమ నిరుద్యోగ గర్జనను జయప్రదం చేయాలని కోరుతూ వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో శేఖర్, రాజా, సతీష్, సురేష్, సునీల్, మురళి, సుబ్బయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లు విడుదల చేస్తున్న నాయకులు

సూర్యప్రభ వాహనంపై కొలువుదీరిన స్వామి అమ్మవార్లు

సూర్యప్రభ వాహనంపై స్వామి అమ్మవార్లు

ప్రజాశక్తి - మహానంది : మహానంది పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో రెండో రోజు గురువారం ఉదయం సూర్యప్రభ వాహనంపై స్వామి అమ్మవార్లు భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి రావణ వాహనంపై కామేశ్వరి మహానందీశ్వరులకు క్షేత్రమాల వీధుల గుండా పంచాక్షరి మంత్రాల నడుమ గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. దేవస్థానం లోపల, నాలుగు మాడవీధుల్లో క్షేత్రబలి కార్యక్రమం చేపట్టారు. అనంతరం కాలపూజలు, ఉత్సవాది జపానుష్ఠానములు, మూలమూర్తులకు, పరివార దేవతలకు ప్రత్యేక కైంకర్యాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఇఒ కాపు చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ దాతలు, అర్చకులు, వేద పండితులు, సిబ్బంది పాల్గొన్నారు.

యాగంటిలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - బనగానపల్లె : మండలంలోని ప్రముఖశైవక్షేత్రం యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో ధ్వజ ఆరోహణతో బ్రహ్మోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. దేవస్థానంలో ఆలయ ఈవో చంద్రశేఖర్ రెడ్డి, చైర్మన్ తోట బుచ్చిరెడ్డిల ఆధ్వర్యంలో ఉమా మహేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలకు, అలంకార మండపంలోని స్వామివారి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బ్రహ్మోత్సవాలకు సకల దేవతలను ఆహ్వానించేందుకు వీలుగా ధ్వజారోహణ కార్యక్రమాన్ని ఘనంగా జరిపారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, ముఖ్య అర్చకుడు సత్య నారాయణ శర్మ, సహాయ అర్చకులు లోక్ నాథశర్మ దేవేంద్ర శర్మ, రాఘవేంద్ర శర్మ, వేద పండితులు కిషోర్ శర్మ, ఆలయ సిబ్బంది, పాలక మండలి సభ్యులు ప్రసాద్, రమేష్ బాబు పాల్గొన్నారు.

ఉత్సవ విగ్రహాలను తీసుకొస్తున్న ఈవో, చైర్మన్

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షుడు వి యేసురత్నం

స్త్రీని సరుకుగా చూసే పార్టీలను ఓడిద్దాం

- చట్టసభల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించాలి
- సిఐటియు జిల్లా అధ్యక్షుడు వి యేసురత్నం

ప్రజాశక్తి - ఆత్మకూరు

స్త్రీని వాణిజ్య సరుకుగా మాత్రమే చూసే కార్పొరేట్ శక్తులు పెత్తనం చేస్తున్న రోజులివి, కార్పొరేట్, మతతత్వ కూటమి పాలన అంతమైతేనే మహిళల అభివృద్ధి సాధ్యం అవుతుందని, చట్టసభల్లో మహిళలకు సముచిత స్థానం నేటికీ లభించడం లేదని, రిజర్వేషన్ ప్రక్రియను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించు కుంటున్నారే తప్ప, మహి ళలకు న్యాయం చేయాలనే ఆలోచనలు ఇప్పటి వరకూ పాలించిన, పాలిస్తున్న పార్టీలు చేయలేదని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, ఉపాధ్యాక్షులు రణధీర్, శ్రామిక మహిళ నాయకురాలు మంజుల, భారతి, ఐద్వా నాయకురాలు మీనమ్మలు అన్నారు. గురువారం పట్టణంలోని సుదర్శన వర్మ భవనంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నేడు అనేక రంగాల్లో అభివృద్ధి పథంలో మహిళలు ముందుకు వెళుతున్నారని, వ్యవసాయం నుంచి అంతరిక్షం వరకూ సకల రంగాల్లోనూ స్త్రీలు సము న్నత స్థానాల్లో విశేష కృషి చేస్తున్నారన్నారు. సరైన అవకాశాలు ఇస్తే మహిళలు మరింత అభివృద్ధిని సాధిస్తారన్నారు. ఉత్పత్తిలో స్త్రీల సమాన భాగస్వామ్యంతోనే దేశం అభివృద్ధి పథంలో పురోగమిస్తుందన్నారు. ఈ సమావేశంలో శ్రామిక మహిళలు లక్ష్మీదేవి, అపర్ణ, శాంతి, విజయలక్ష్మి, ఖాదర్ బి, చెన్నమ్మ, లక్ష్మీబాయి, రవణమ్మ, వరలక్ష్మి, ప్రభావతి, ప్రజా సంఘాల నాయకులు స్వాములు, వీరన్న, ఇస్మాయిల్, సతీష్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మందులపై అవగాహన కల్పించండి

- ఎంపీపీ బుగ్గన నాగభూషణంరెడ్డి

ప్రజాశక్తి - బేతంచెర్ల

గ్రామాల్లో దీర్ఘకాలికంగా వ్యాధులతో బాధపడే పేదలకు ప్రభుత్వం అందించే ఉచిత ఔషధాలపై అవగాహన పెంచాలని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ముందస్తుగా మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని వివిధ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను ఆయా శాఖల మండల అధికారులు వివరించారు. రంగాపురం పిఎస్సి వైద్యులు అబ్దుల్ హలీం మాట్లాడుతూ బిపి, డయాబెటిస్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఉచితంగా ఔషధాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అంతకుముందు దీనిపై ప్రజల్లో మరింత అవగాహన పెంచాలని ఎంపీపీ కోరారు. అలాగే గ్రామాల్లో నీటి సరఫరా ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో రవి ప్రసాద్, ఈవో ఆర్ డి దస్తగిరి బాబు, సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బుగ్గన నాగభూషణంరెడ్డి

బిటి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

ప్రజాశక్తి - బనగానపల్లె రూరల్

బనగానపల్లె మండలం క్రిష్ణగిరి మెట్ట నుంచి మంగంపేట, కాశిరెడ్డి నాయన ఆశ్రమం, అలెబాద్ తండా వరకు 21కోట్ల 50 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న బీటీ రోడ్డుకు బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గురువారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రిష్ణగిరి మెట్ట నుంచి కాశిరెడ్డి నాయన ఆశ్రమం వరకు రహదారి సరిగా లేకపోవడంతో మంగంపేట గ్రామం,కాశిరెడ్డి నాయన ఆశ్రమానికి వెళ్లే భక్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారని,. వర్షాకాలం వచ్చిందంటే రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయేవన్నారు. ఈ బిటి రోడ్డు నిర్మాణానికి ఎన్నో అవరోధాలు ఎదురయ్యాయని,ఇచ్చిన మాట కోసం పోరాడి నేడు నిర్మాణానికి భూమి పూజ చేయడం ఆనందంగా ఉందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో మళ్ళీ సిఎంగా జగన్మోహన్ రెడ్డిని, బనగానపల్లె ఎమ్మెల్యేగా కాటసాని రామిరెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మండలం పరిషత్ అధ్యక్షురాలు మానసవీణ, వైసిపి మండల కన్వీనర్ సన్నల జనార్ధన్ రెడ్డి, నాయకులు ఈశ్వర్ నాయక్ పాపన్న పాతపాడు వెంకటేశ్వర రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, మంగంపేట సర్పంచ్ లక్ష్మి, చెర్ల కొత్తూరు సర్పంచి ఒంటెద్దుల సుజాత, పుసుపల ఎంపిటిసి మహేశ్వరమ్మ, సర్పంచ్ మోహన్ బాబు, పాపన్న, మంగంపేట తండా మద్దిలేటి నాయక్, చర్లో కొత్తూరు మాధవరెడ్డి పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

- సీనియర్ సివిల్ జడ్జి ఎస్.శైలజ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని ఆళ్లగడ్డ సీనియర్ సివిల్ జడ్జి ఎస్.శైలజ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆళ్లగడ్డ 5వ అదనపు జిల్లా జడ్జి, మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షుల ఆదేశాల మేరకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, మెప్మా సిబ్బందికి, పట్టణ పొదుపు మహిళలకు న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి శైలజ మహిళలకు అవసరమయ్యే చట్టాలను తెలియ జేశారు. న్యాయ సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవా లని, ఉచిత న్యాయ సహాయం కోసం స్థానిక మండల న్యాయ సేవా సంఘంను ఆశ్రయించవచ్చున్నారు. సీనియర్ న్యాయవాది శివరామిరెడ్డి, సోమశేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, తహశీల్దార్ నజీర్ అహ్మద్, ఎంపీడీవో వెంకట రమణారెడ్డి, ప్యానల్ న్యాయవాది సరిత, షాహిన బేగం, గౌస్, పట్టణ ఎస్ఐ నగీన, శానిటరీ అధికారులు బాలస్వామి, సునీత, అంగన్వాడి సూపర్వైజర్లు పార్వతి, దస్తగిరమ్మ, సుశీల, మెప్మా సీఎంఎం శోభ , సీఓలు సుబ్బయ్య, విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న దృశ్యం

ప్రజల రక్తాన్ని జలగలా పీల్చుతున్న జగన్

- మాజీ ఎమ్మెల్యే బిసి

భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

ధరలు పెంచి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల రక్తాన్ని జలగలా పీల్చుతున్నారని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి విమర్శించారు. గురువారం నియోజకవర్గంలోని కోవెలకుంట్ల పట్టణంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి బాబు ష్యూరిటీ– భవిష్యత్తు గ్యారెంటీ ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరిగి భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేస్తూ చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడు తూ జగన్ రెడ్డి అహంకా రానికి, వైసిపి అరాచక పాలనకు స్వస్తి పలికేందుకు రైతులు, యువత, ప్రభుత్వ ఉద్యోగులు అందరూ సిద్ధమయ్యారన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గడ్డం రామకృష్ణారెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గడ్డం నాగేశ్వరరెడ్డి, టిడిపి మండలాధ్యక్షులు అమడాల మద్దిలేటి, నాయకులు కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి, మురళి, రాజశేఖర్, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇస్కాలలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ'

పాములపాడు : మండలంలోని ఇస్కాల గ్రామంలో గురువారం టిడిపి ఆధ్వర్యంలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సి సెల్ ఆర్గనైసింగ్ సెక్రెటరీ గిత్త జయసూర్య హాజరై ప్రతి ఇంటికి తిరిగి చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మానిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి కొంటుపడిందని రాష్ట్రం మళ్ళీ అభివృద్ధి చెందాలన్నా.. యువతకు ఉద్యోగాలు రావాలన్న టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. జగనన్నను గద్దె దింపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో మాంద్ర సురేంద్రనాథ్ రెడ్డి, మండల టిడిపి కన్వీనర్ రవీంద్ర నాథ్ రెడ్డి, మండల టిడిపి నాయకులు బి వెంకటేశ్వరరావు,చెంద్రశేఖర్, గోవిందు, లక్ష్మీకాంతరెడ్డి, లింగాల సర్పంచ్ బాల మల్లేశ్వర్ రెడ్డి, నాయ కులు పల్నాని మహేశ్వర్ రెడ్డి, మధుకృష్ణ, అబ్దుల్ ఆఫీస్, జనార్దన్ రెడ్డి, కాజా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి తిరిగుతున్న టిడిపి నాయకులు

శివరాత్రి జాగరణకు సిద్ధమైన ఓంకార క్షేత్రం

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్: నల్లమల అభయారణ్యంలోని ఓంకార సిద్దేశ్వర స్వామి ఆలయం మహాశివరాత్రి జాగరణకు సిద్ధమైంది. గురువారం ఉత్సవమూర్తులు బండి ఆత్మకూరు గ్రామం నుండి గ్రామోత్సవంతో మంగళ వాయిద్యాలతో నందికొల ఉత్సవం నిర్వహించారు. సిద్దులచే ప్రతిష్ఠించబడు టవలన ఓంకార సిద్దేశ్వర స్వామిగా పేరు వచ్చిందని లోక ప్రసస్తి ఓంకార సిద్దేశ్వర స్వామి చైర్మన్ అన్యం విశ్వనాథరెడ్డి, ఆలయ అధికారి నాగ ప్రసాద్ పేర్కొన్నారు. మహాశివరాత్రి పండుగ సందర్భంగా ఓంకార పుణ్యక్షేత్రానికి దైవ దర్శనానికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు కాశిరెడ్డి నాయన నిత్యాన్నదాన అన్నసత్రం ఆర్యవైశ్య అన్న సత్రం రెడ్ల అన్న సత్రం యాదవ అన్న సత్రం బెస్త అన్న సత్రంల నందు భోజన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని ఆర్టీసీ బస్సుల ద్వారా ప్రయాణికుల రాకపోకులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలిపారు. శుక్రవా రం ఉత్సవమూర్తులను బండి ఆత్మకూరు గ్రామం నుండి బయ లుదేరి సింగవరం సోమరాజుల పల్లె గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించి ఓంకార క్షేత్రమునకు చేరుకొని లింగోద్భవ కాలం నందు మూలవర్లకు మహావస్య పూర్వక ఏకవార రుద్రాభిషేకం అమ్మవారికి కుంకుమార్చన శ్రీవారి ఉత్సవమూర్తులకు కళ్యాణం జరుపబడును అన్నారు. 9న శనివారం నంది వాహన ఉత్సవం, 10న బలిహరణ సాయంత్రం నాలుగు గంటలకు రథోత్సవం ఉంటుందన్నారు. 11నఉత్సవమూర్తులు ఓంకారం నుండి బయలుదేరి బండి ఆత్మకూరు గ్రామంలో గ్రామోత్సవం ఉంటుందన్నారు.

బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన ప్రత్యేక అధికారి

ప్రజాశక్తి - శ్రీశైలం

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భక్తుల కోసం చేసిన ఏర్పాట్లను బ్రహ్మోత్సవాల ప్రత్యేక అధికారి దేవదాయ శాఖ జాయింట్ కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్ గురువారం నాడు పరిశీలించారు. పరిశీలనలో భాగంగా కైలాస ద్వారం, మల్లమ్మ కన్నీరు, కళ్యాణ కట్ట, పార్కింగ్ ప్రదేశాలు వంటి వాటిని పరిశీలించారు. భీముని కులం నుండి కైలాస ద్వారా వచ్చే మార్గమధ్యంలో భక్తులతో సంభాషించడం జరిగింది. కైలాస ద్వారం దగ్గర విశాలమైన చలువ పందిళ్ళు తాత్కాలిక విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కైలాస వారం వద్ద నుండి భీముని కొలను వరకు నిరంతరం నీటి సరఫరా ఉండాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కైలాస ద్వారా వద్ద అన్నిటి ట్యాంకులను ఏర్పాటు చేయాలని సూచించారు. క్షేత్ర పరిధిలోని వాళ్ళు చోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

తాగునీటిపై ప్రత్యేక శ్రద్ధ : ఎంపిపి

సమావేశం లో మాట్లాడుతున్న ఎంపిపి

ప్రజాశక్తి - చాగలమర్రి

వేసవి కాలం దృష్ట్యా గ్రామాల్లో ఎక్కడ తాగు నీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలని ఎంపిపి వీరభద్రుడు అధికారులకు సూచించారు. చాగలమర్రి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖల వారిగా పురోగతిని ఆయా శాఖల అధికారులు వివరించారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ వేసవి దృష్ట్యా అధికారులు,ప్రజా ప్రతినిధులు గ్రామాలలో ఎక్కడ నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి రఫి, ఎంపీడీఓ సూర్యనారాయణ రెడ్డి, ఏఓ రంగనేతాజి, హెచ్ఓ నరేష్ కుమార్ రెడ్డి, ఎంఈఓ అనురాధ,ఏఈలు కొండారెడ్డి, జగ్గయ్య,షఫివుల్లా,మండల పశువైద్యాధికారి సాయిబాబా, ఎంపీటీసిలు,సర్పంచ్‌లు,వివిధ శాఖల అధికారులు,పంచాయితీ కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి - చాగలమర్రి

చాగలమర్రి పట్టణంలోని వాసవీ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్షలను సిట్టింగే స్క్వాడ్ అధికారి మురళీ మోహన్ రెడ్డి గురువారం పరిశీలించారు. స్థానిక కళాశాలలో ద్వితీయ సంవత్సరం బాటనీ, గణితం, వొకేషన్ పరీక్షలకు 333 మంది హాజరు కావాల్సి ఉండగా 59మంది విద్యార్థులు గౌర్హాజర య్యారు. 274 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలు పకడ్బందీగా జరుగుతున్నాయన్నారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డిపార్ట్మెంట్ అధికారి అమరాధ ప్రిన్సిపాల్ శివరామిరెడ్డి పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

- సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా ప్రియదర్శిని

మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా ప్రియదర్శిని

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా ప్రియదర్శిని అన్నారు. గురువారం మండల లీగల్ సర్వీస్ కమిటీ హాల్ నందు ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా ప్రియదర్శిని మాట్లాడుతూ మహిళా సాధికారత మహిళా హక్కులు బాధ్యతలు గురించి వివరిస్తూ మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని, సృష్టి యావత్తు మహిళా శక్తి మీదే ఆధారపడి ఉందని తల్లిగా చెల్లిగా బిడ్డగా సమాజంలో ఉద్యోగాల్లో ఆర్థికంగా సామాజికంగా రాణిస్తూ కుటుంబాన్ని, తన తోటి వారిని అందరిని కలగలుపుతూ తన పాత్ర కు న్యాయం చేస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో మహిళలు, కోర్టు సిబ్బంది ఐసిడిఎస్ వారు సోషల్ వర్కర్ మహిళ న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది బార్ అసోసియేషన్ సెక్రటరీ శరభయ్య తదితరులు పాల్గొన్నారు.

25 అంశాలకు కౌన్సిల్ ఏకగ్రీవం

ప్రజాశక్తి-డోన్

కౌన్సిల్ సమావేశం నందు 25 అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించినట్లు డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. గురువారం డోన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ చైర్మన్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో వివిధ ప్రాంతాల్లో సీసీ కెమెరా ఏర్పాటు చేయుట కొరకు, ఫాగింగ్ యంత్రములు తోపుడు బండ్లు కొనుగోలు కొరకు,13వ వార్డు నందు సీసీ డ్రైన్ వెయ్యుట కొరకు,పాత పంప్ హౌస్ కు సంబంధించిన బోర్లను పునరుద్ధరించుట కొరకు ఆమోదించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జయరామ్,వైస్ చైర్మెన్‌లు కొట్రికే హరికిషన్, జాకీర్ హుస్సేన్,డిఈ రసూల్,ఏఈ సురేష్,కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు,శానిటేషన్ అధికారులు,రెవిన్యూ అధికారులు,హౌసింగ్ అధికారులు,ఎలక్ట్రికల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

వైసిపి నుంచి రాష్ట్రాన్ని కాపాడుకుందాం : కోట్ల

ప్రజాశక్తి-డోన్

వైసిపి కబంధహస్తాల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు టిడిపిని గెలిపిం చుకుందామని కేంద్ర మాజీ మంత్రి, డోన్ అసెంబ్లీ టిడిపి అభ్యర్థి కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం డోన్ పట్టణంలో కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. స్థానిక 2,9,12 వార్డులలో ఇంటింటికి తిరిగి టిడిపిని గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ విధ్వంస పాలన సాగిస్తూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. టిడిపి హయాంలో బీసీ కార్పొరేషన్ల ద్వారా వేల కోట్ల రుణాలు ఇచ్చి ఆర్థికంగా చేయూతనిస్తే ప్రస్తుత వైసిపి ప్రభుత్వం బీసీ కార్పొరేషన్లను నిర్వీర్యం చేసి బీసీలను అనగదొక్కిందని మండిపడ్డారు. చంద్రబాబు హయాంలో దళితుల సంక్షేమం కోసం అమలు చేసిన 29 పథకాలను వైసిపి ప్రభుత్వం రద్దుచేసి తీరని అన్యాయం చేసిందన్నారు. ప్రజాగ్రహంలో వైసిపి కొట్టుకుపోవడం ఖాయమన్నారు. డోన్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ఆశీస్సులు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ టియి కేసన్న గౌడ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోట్రికే పనిరాజ్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ లక్క సాగరం లక్ష్మిరెడ్డి, ఓబులాపురం శేశిరెడ్డి, మర్రి రమణ,గురుస్వామి యాదవ్,చిట్యాలమద్దయ్య గౌడ్, శీలం భాస్కర్ నాయుడు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొండపేటలో ప్రచారం చేస్తున్న కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి

ట్రంకు పెట్టె పంపిణీ

పజాశక్తి - పగిడ్యాల

పదవ తరగతి పత్రాలను భద్రపరచుకునేందుకు పాత ముచ్చుమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రానికి 14 ట్రంకు పెట్టెలను కొత్త ముచ్చుమర్రి గ్రామానికి చెందిన వైసిపి నాయ కులు కాటం రమేష్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కౌసల్య బాయికి గురువారం ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా కాటన్ రమేష్ రెడ్డి మాట్లాడారు. శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి పాత ముచ్చుమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రంగా ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గతంలో పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్ష కేంద్రం ఉండేది అన్నారు. దీనివల్ల నెహ్రూ నగర్, పాత ముచ్చుమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు ఎంతో వేయ ప్రయాసలతో సమయం సరిపోక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారని వారన్నారు. పాత ముచ్చుమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం వల్ల నెహ్రూ నగర్, పాత ముచ్చుమర్రి జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలల విద్యార్థులకు వేద ప్రయాసలు తగ్గి సమయం కలిసొచ్చే అవకాశం ఉందన్నారు. దీనివల్ల విద్యార్థులకు ఒత్తిడి తగ్గే అవకాశం ఉందన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సహకరించి పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషం అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కౌసల్య బాయి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష కేంద్రంగా నూతనంగా ఏర్పడిన పాత ముచ్చుమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 10వ తరగతి ప్రశ్నా పత్రాలు దాచుకోవడానికి పెట్టెలు లేవని రమేష్ రెడ్డిని కలవడం జరిగిందన్నారు. దీంతో ఆయన స్పందించి వారి పినతండ్రి స్వర్గీయ కాటన్ రామచంద్రారెడ్డి జ్ఞాపకార్థం రూ 20 వేల విలువచేసే 14 ట్రంకు పెట్టెలను ఉచితంగా ఇవ్వడం జరిగింద న్నారు. ముచ్చుమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి రెగ్యులర్ విద్యార్థులు 40 మంది, కంపార్ట్మెంటల్ 35 మంది, నెహ్రూ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 75 మంది రెగ్యులర్ విద్యార్థులు 25 మంది కంపార్ట్మెంటల్ విద్యార్థులు పరీక్షల్లో పాల్గొంటు న్నారని ఆమె తెలిపారు. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయురాలకు ట్రంకు పెట్టెలను అందిస్తున్న రమేష్ రెడ్డి

జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు ఆరోగ్యం

- ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా

ప్రజాశక్తి - ఆత్మకూర్

పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష ప్రభుత్వ లక్ష్యం అని ఆత్మకూరు మున్సిపాలిటీ లో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా గురువారం ప్రారంభించారు అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజల ఆరోగ్య జాగ్రత్తలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రవ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రెండో విడత కొనసాగించడం జరిగిందని అన్నారు. పట్టణం లోని లక్ష్మీ నగర్(1)లో 12,13, 19, వార్డులలో 10. వ సచివాలయం పరిధిలో, దాదాపు 350 మంది జగనన్న ఆరోగ్య సురక్ష కింద వైద్య పరీక్షలు నిర్వహిం చుకోవడం జరిగిందని అన్నారు. మున్సిపల్ కమిషనర్ హరి ప్రసాద్, వైద్య అధికారులు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న వైద్య సిబ్బంది

సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి - కొత్తపల్లి

గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వైద్య ఆరోగ్య శాఖలో తాత్కాలిక ఉద్యోగులుగా పనిచేస్తున్న వైద్య సిబ్బందికి ఇచ్చిన మాటను నెరవేర్చి ఎన్నో సంవత్సరాల నుంచి ఎదురుచూస్తున్న వైద్య సిబ్బందిని రెగ్యులర్ చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని హెల్త్ అసిస్టెంట్లు సత్యం రెడ్డి శాంతమ్మ తెలిపారు. గురువారం మండలంలోని ఎర్రమఠం గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైద్య సిబ్బందికి ఇచ్చిన మాటను నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి అన్నారు. వైద్య శాఖలో ఎన్నో సంవత్సరాల నుంచి తాత్కాలిక ఉద్యోగు లుగా పనిచేస్తున్న వైద్య సిబ్బందిని రెగ్యులర్ చేయడం జరిగిందన్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి చాలీచాలని జీతాలతో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న తమ జీవితాల్లో సిఎం జగన్ వెలుగు నింపారని అన్నారు. కొత్తపల్లి మండలంలోని గిరిజన ప్రాంతంలో ఉన్న ఎర్ర మఠం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సుమారు 20 సంవత్సరాల నుంచి గిరిజనుల మధ్యనే వైద్య సేవలు అందిస్తున్న మా సేవలను గుర్తించి ఒకే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తాత్కాలిక ఉద్యోగులుగా పనిచేస్తున్న ముగ్గురు రెగ్యులర్ ఉద్యోగులుగా ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు ఉన్నారు.

ముగిసిన బహిరంగ వేలంపాటలు

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు పట్టణంలోని జై కిసాన్ పార్కు నందు పురపాలక సంఘానికి సంబంధించిన 2024 – 25 ఆర్థిక సంవత్సరానికి గాను గురువారం వారపు సంత మార్కెట్, దిన మార్కెట్, బస్ స్టాండ్, కమేల, మాంసం మార్కెట్, వేలంపాటలను మున్సిపల్ చైర్మన్, దాసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహి ంచారు. ఈ వేలంపాట నందు వారపు సంత మార్కెట్ 2024 – 25 సంవత్సరానికి గాను రూ 7,25,000 లకు ఎస్ మహమ్మద్ బాష, దిన మార్కెట్ రూ 4,77,000 ఎస్ న్యామతుల్లా, బస్టాండ్ రూ 4,52, 000 లకు షేక్ నూర్ అహ్మద్ ఖాన్, కమేల రూ 1,09,000లకు షేక్ ఖాజా, మాంసపు మార్కెట్ రూ 1,12,000లకు షేక్ ఖాజా హెచ్చు పాట పాడి దక్కించుకున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో పలువురు పాటదారులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మున్సిపల్ అధికారులు

మహారాజశ్రీ ఆళ్ళగడ్డ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No. 17/2023

ఆర్యె మహాలక్ష్మి,
W/o. ఆర్యె సోల్‌మాన్,
వయస్సు 51 సం॥,
పూలసుబ్బమ్మ కాలని, అర్బన్ హాస్పిటల్,
జడ్జి గెస్ట్ హౌస్, మార్కపురం టౌన్ & మండలం
ఒంగోలు జిల్లా. ... వాది

V/s.

3. కలవటాల ఈశ్వర్,
S/o. బాలనాగన్న,
వయస్సు 40 సం॥, వ్యవసాయం,
మిట్టపల్లె గ్రామము, అవుకు మండలం, నంద్యాల జిల్లా.
4. గిద్దలూరు యుగంధర్,
S/o. శిఖమణి,
వయస్సు 42 సం॥ నివాసం బోయలకుంట్ల గ్రామం,
రైల్వే ఉద్యోగి, వెల్దుర్తి, డోన్ మండలం.
... 3.4 ప్రతివాదులు

3.4. ప్రతివాదులకు దావా సమన్లు

వాది, ప్రతివాదులు అయిన మీ పై డిక్లరేషన్ మరియు పర్మనెంట్ యిన్‌జన్‌షన్ కోరి, దావా దాఖలు చేసి వున్నందున, సదరు దావాలో మీ యొక్క హాజరు నిమిత్తం 11-3-2024వ తేదిన ఉదయం 10-30 గం॥లకు పై కోర్టులో నీవు స్వయంగా కాని మీ వకీలు ద్వారా కాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను లేని యెడల మీకు పరోక్షంగా దావా తీర్మానించెదరు.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా 11-3-2024

బి. శివప్రసాద్ రావ
ఎస్. రమణయ్య
వాదిపరం అడ్వకేట్స్,
ఆళ్ళగడ్డ.

మహారాజశ్రీ ఆళ్ళగడ్డ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I A No. 52/023 in O.S.No. 17/2023

ఆర్యె మహాలక్ష్మి,
W/o. ఆర్యె సోల్‌మాన్,
వయస్సు 51 సం॥,
పూలసుబ్బమ్మ కాలని, అర్బన్ హాస్పిటల్,
జడ్జి గెస్ట్ హౌస్, మార్కపురం టౌన్ & మండలం
ఒంగోలు జిల్లా. ... పిటిషనర్/వాది

V/s.

3. కలవటాల ఈశ్వర్,
S/o. బాలనాగన్న,
వయస్సు 40 సం॥, వ్యవసాయం,
మిట్టపల్లె గ్రామము, అవుకు మండలం, నంద్యాల జిల్లా.
4. గిద్దలూరు యుగంధర్,
S/o. శిఖమణి,
వయస్సు 42 సం॥ నివాసం బోయలకుంట్ల గ్రామం,
రైల్వే ఉద్యోగి, వెల్దుర్తి, డోన్ మండలం.
... 3.4 రెస్పాండెంట్స్

3.4.వ రెస్పాండెంట్స్‌కు ఆర్డర్ 39 రూల్ 1 మరియు 2 నోటీసులు

పిటిషనర్, రెస్పాండెంట్స్ అయిన మీపై టెంపవరి యిన్‌జన్‌షన్ కోరి పిటిషన్ దాఖలు చేసి వున్నందున, సదరు పిటిషన్‌లో మీ యొక్క హాజరు నిమిత్తం 11-3-2024వ తేదిన ఉదయం 10-30 గం॥లకు పై కోర్టులో నీవు స్వయంగా కాని మీ వకీలు ద్వారా కాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను లేని యెడల మీకు పరోక్షంగా పిటిషన్ తీర్మానించెదరు.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా 11-3-2024

బి. శివప్రసాద్ రావ
ఎస్. రమణయ్య
పిటిషనర్ తరపు అడ్వకేట్స్,
ఆళ్ళగడ్డ.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

మహా శివరాత్రి,
అంతర్జాతీయ మహిళా దినోత్సవ
ప్రత్యేక అనుబంధం

శుక్రవారం 08 - మార్చి 2024

శివాలయాలు ముస్తాబు

- నేడు మహా శివరాత్రి పర్వదినం - పోటెత్తుతున్న భక్తులు

శ్రీశైల క్షేత్రం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

శివరాత్రి సందర్భంగా జిల్లాలోని శివాలయాలు ముస్తాబయ్యాయి. శివుడిని దర్శించుకునేందుకు శైవ క్షేత్రాలకు భక్తులు పోటెత్తుతున్నారు...

ఉమ్మడి కర్నూలు జిల్లాలోని శైవ క్షేత్రాలు శివరాత్రి పూజల కోసం ముస్తాబయ్యాయి. శ్రీశైలం మల్లికార్జున భ్రమరాంభిక ఆలయంతో పాటు యాగంటి, మహానంది శైవ క్షేత్రాలు, ఓర్వకల్లు మండలం కాల్వబుగ్గ, బండి ఆత్మకూరు మండలం ఓంకారం శివరాత్రి పూజలకు సిద్ధమయ్యాయి. ఆయా ఆలయాల్లో భక్తుల కోసం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. శివరాత్రి సందర్భంగా శ్రీశైల దేవస్థానంలో శుక్రవారం సాయంత్రం ప్రభోత్సవం, రాత్రి నంది వాహన సేవ, లింగోద్భవకాల మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పాగాలంకరణ, కళ్యాణోత్సవం నిర్వహించారు. శివరాత్రి

వార్త 2లో

అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు...

ఎక్కడమ్మ నువ్వు లేనిది...
ఏమిటీ నువ్వు చేయలేనిది...
నేటి ఆధునిక సమాంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో అత్యున్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ... ప్రపంచ వ్యాప్తంగా నేడు జరుపుకుంటున్న మహిళా దినోత్సవాన్ని ప్రతి ఒక్కరూ ఘనంగా జరుపుకోవాలని కోరుకుంటూ... మహిళలందరికీ ఇవే మా శుభాకాంక్షలు...

HAPPY Women's Day

శ్రీమతి నగరూరు శమంతకమణి గారు
మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్, కర్నూలు.
శ్రీ నగరూరు సుబ్రహ్మణ్యం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు

శ్రీశైలదేవస్థానం - శ్రీశైలం
మహా శివరాత్రి బ్రహ్మోత్సవములు - 2024

శ్రీ స్వామివారు

శ్రీ అమ్మవారు

శ్రీ స్వామి, అమ్మవార్లను దర్శించి తరించండి

ముఖ్య కార్యక్రమాలు :

08.03.2024 : మహాశివరాత్రి
సాయంత్రం 5.00 గంటలకు : ప్రభోత్సవం,
రాత్రి 7.00 గంటలకు : నంది వాహన సేవ,
రాత్రి 10.00 గంటల నుండి : శ్రీస్వామివారికి లింగోద్భవకాల మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పాగాలంకరణ, రాత్రి 12.00 గంటలకు : కళ్యాణోత్సవం

09.03.2024 :
సాయంకాలం 5.00 గంటలకు : రథోత్సవం,
రాత్రి 8.00 గంటలకు : తెప్పోత్సవం

10.03.2024 :
ఉదయం : 09.00 గంటలకు : పూర్ణాహుతి, కలశోద్వాసన, త్రిశూలస్నానం, వసంతోత్సవం.
సాయంత్రం 6.00 గంటలకు : సదస్యం, నాగవల్లి, ఆస్థానసేవ
రాత్రి 7.30 గంటలకు : ధ్వజావరోహణ

11.03.2024 :
రాత్రి 7.30 గంటలకు : అశ్వవాహనసేవ
రాత్రి 8.00 గంటలకు : పుష్పోత్సవం, శయనోత్సవం, ఏకాంతసేవ.

శ్రీ స్వామి అమ్మవార్ల సేవలో....

రెడ్డి వారి చక్రపాణి రెడ్డి
ధర్మకర్తల మండలి అధ్యక్షులు

డి.పెద్దిరాజు
ఎం.ఏ.,
కార్యనిర్వహణాధికారి

శివాలయాలు ముస్తాబు

మొదటి పేజీ తరువాయి... సందర్భంగా శ్రీశైలంలో భక్తుల సౌకర్యార్థం మూడు క్యూలైన్లను ఏర్పాటు చేశారు. ఉచితదర్శనం, శీఘ్రదర్శనం, అతిశీఘ్రదర్శనం క్యూలైన్లు ఏర్పాటు చేశారు. వృద్ధులు, చంటి బిడ్డ తల్లులు, దివ్యాంగులకు కూడా ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేశారు. శివదీక్షను స్వీకరించిన దీక్షాభక్తులను ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేశారు. పాతాళగంగ రోడ్డు మార్గంలోని శివదీక్షా శిబిరాల వద్ద జ్యోతిర్ముడి (ఇరుముడి) సమర్పించడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. శివదీక్షా శిబిరాలు, టోల్ గేట్ సమీపంలో ఉన్న బసవవనం, సిబ్బంది వసతి గృహాల వద్ద ఉన్న బాలగణేశ వనం, ఆలయ దక్షిణ భాగంలో ఉన్న రుద్రాక్షవనం, శివాజి గోపురం ఎదురుగా ఉన్న శివాజీ పార్కు, తెలుగు విశ్వవిద్యాలయం సమీపంలో ఉన్న రుద్రాపార్కు, మల్లమ్మకన్నీరు మొదలైన చోట్ల చలువ పందిర్లు వేసి భక్తులు సేద తీరేందుకు అవకాశం కల్పించారు. సాక్షిగణపతి, పార్కింగ్ ప్రదేశాలు, అన్నదానభవనము, కల్యాణకట్ట, చండీశ్వరసదనం మొదలైన ఆరుబయలు ప్రదేశాలలో కూడా చలువ పందిర్లు వేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా మొత్తం 30 లక్షల లడ్డు ప్రసాదాలను భక్తులకు అందుబాటులో ఉంచారు. మొత్తం 15 శాశ్వత కౌంటర్ల ద్వారా లడ్డు ప్రసాదాలు అందజేస్తున్నారు. దేవస్థాన అన్నప్రసాద వితరణ భవనం వద్ద నాలుగు తాత్కాలిక కౌంటర్లు, గణేశ సదనం ఎదురుగా రెండు తాత్కాలిక కౌంటర్లు ఏర్పాటు చేశారు. మొత్తం 38 ఎకరాల విస్తీర్ణంలో పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీప ప్రాంతం, ఆగమ పాఠశాల ఎదురుగా ఉన్న ప్రదేశం, విభూతిమఠం సమీప ప్రాంతంలో, ఫిల్టర్ బెడ్, గణేశసదనం ఎడమవైపు యజ్ఞవాటిక, వాసవీవిహార్ వద్ద, ఆర్‌టిసి బస్టాండ్ వెనుక ప్రాంతం, హేమారెడ్డి మల్లమ్మ మందిరం, గురుసదన్ ఎదురుగా ఉన్న ప్రదేశం తదితర చోట్ల పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. భక్తులు తాము దిగిన చోటు నుంచి ఆయా ప్రదేశాలు వెళ్ళేందుకు ఐదు బ్యాటరీ వాహనాలు, 10 ఉచిత బస్సులు ఏర్పాటు చేశారు. పాతాళగంగ వద్ద భక్తులు పుణ్య స్నానాలు చేసేందుకు ఏర్పాటు చేశారు.పాతాళగంగ నీటిమట్టం తగ్గుతున్న కారణంగా స్నానాలఘాట్ ఎగువ భాగంలో జల్లుస్నానానికి కూడా అవకాశం కల్పించారు. పలు ప్రదేశాలలో కూడా స్నానాలు చేసేందుకు వీలుగా సౌకర్యాలు కల్పించారు. పాతాళగంగ మార్గంలోని కల్యాణకట్ట, రాజులసత్రం దగ్గర, ఆర్‌టిసి బస్టాండ్ వెనుక భాగంలో, శివదీక్షా శిబిరాల వద్ద దగ్గర, పాతాళగంగ మార్గంలోని డార్మెటరీల వెనుకభాగంలో, ప్రభుత్వ ఉన్నత పాఠశాల దగ్గర, చల్లా వెంకయ్య సత్రం ఎదురుగా సిబ్బంది వసతి గృహాల వద్ద, యజ్ఞవాటిక వద్ద వాహనాలు నిలుపు స్థలం, గణేశసదనం, వలయ రహదారిలో నక్షత్ర వనం ఎదురుగా, గంగాభవానీ స్నానఘట్టాలకు ఎదురుగా మొత్తం 12 చోట్ల స్నానాలకు ఏర్పాట్లు చేశారు.

యాగంటి ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక క్యూలైన్లు, చలువ పందిర్లు, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేసినట్లు యాగంటి ఉమా మహేశ్వర స్వామి దేవస్థానం ఇఒ చంద్రశేఖర్ రెడ్డి, చైర్మన్ తోట బుచ్చిరెడ్డి తెలిపారు.

యాగంటి క్షేత్రం

మహానందిలో ప్రత్యేక ఏర్పాట్లు

- ఆలయ ఇఒ కాపు చంద్రశేఖర్ రెడ్డి

ప్రజాశక్తి - మహానంది

మహానంది పుణ్యక్షేత్రంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లుగా ఆలయ ఇఒ కాపు చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ఇఒ మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో పాల్గొని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. అందులో భాగంగా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనే భక్తులకు దర్శనాల దృష్ట్యా ఆలయ అధికారులు ప్రత్యేక క్యూ లైన్లు, ప్రత్యేక దర్శన కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. దర్శనానికి వెళ్లే సమయంలో భక్తులకు క్యూలైన్లలో బిస్కెట్స్, మజ్జిగ, చల్లని తాగునీరు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని అన్నారు. భక్తుల వాహనాలు పార్కింగ్ చేసుకునేందుకు దేవస్థాన భూమిలోని 20 ఎకరాల్లో పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసి ఆలయానికి సమీపంలో పార్కింగ్ సదుపాయం కల్పించామన్నారు. పార్కింగ్ ప్రదేశాలలో, కూడళ్లలో తాగునీరు, చలువ పందిళ్ళు భక్తుల కోసం ఏర్పాటు చేశామన్నారు. శివరాత్రి సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు, కొత్త కనెక్షన్లు, ఎప్పటికప్పుడు పర్యవేక్షించే విధంగా అధికారులను ఏర్పాటు చేశామన్నారు. క్షేత్రానికి వచ్చే భక్తులకు దొంగతనాలు, అల్లర్లు నివారణలో భాగంగా ప్రధాన కూడళ్లలో, రద్దీ ప్రదేశాలలో, పర్యవేక్షణ కోసం ప్రత్యేక సిసి కెమెరాలు, ప్రత్యేక పోలీస్ సిబ్బంది పహారా ఉండే విధంగా ఏర్పాట్లు చేశామని అన్నారు. క్షేత్ర పరిసరాల్లో పారిశుధ్య లోపం ఉండకుండా నంద్యాల మున్సిపాలిటీ , మహానంది మండల పంచాయతీ వారి సమన్వయంతో ఎప్పటికప్పుడు పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నా మన్నారు. బ్రహ్మోత్సవాల్లో పాల్గొనే భక్తులకు వైద్య పరంగా ఇబ్బంది కలగకుండా ఉండేందుకుగాను తిమ్మాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో రెండు మెడికల్ క్యాంపులో, జెఎస్‌డబ్ల్యు సిమెంట్ ఆధ్వర్యంలో ఒక మెడికల్ క్యాంపు, స్థానిక ఆర్‌ఎంపిలతో ఒక మెడికల్ క్యాంపు క్షేత్ర పరిసరాల్లో ఏర్పాటు చేసి సిబ్బందికి అందుబాటులో 108, 104 వాహనాలను ఏర్పాటు చేశామని అన్నారు. క్షేత్ర పరిసరాల్లో అనుకోకుండా అగ్ని ప్రమాదం సంభవిస్తే ఎదుర్కొనడానికి సిద్ధంగా అగ్నిమాపక శాఖని కూడా ఏర్పాటు చేశామన్నరు. ఆలయానికి వచ్చే వేలాది మంది భక్తులకు అన్నప్రసాద వితరణ కోసం అన్ని సామాజిక కులాసంఘాల వారిచే రుచికరమైన భోజన ఏర్పాట్లు చేశారన్నారు. క్షేత్రాన్ని దర్శించుకునే భక్తుల కోసం ప్రత్యేకంగా 1,20,000 లడ్డు ప్రసాదాలు తయారు చేయిస్తుమన్నారు. మహాశివరాత్రి పర్వదినం రోజు భక్తులకు ప్రత్యేక సంస్కృతిక కార్యక్రమాలు, చెక్కభజన, హరికథ, ప్రవచనాలు, భజన వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. శివరాత్రి పర్వదినం రోజు స్వామి అమ్మవార్ల కళ్యాణం వీక్షించే విధంగా ఆలయ ముందు భాగంలో కళావేదిక నందు కళ్యాణం నిర్వహించేందుకు ఏర్పాటు చేశామన్నారు. మహాశివరాత్రి మహా లింగోద్భవ సమయంలో భక్తులు అందరూ లింగోద్భవ దర్శనం చేసుకునే విధంగా తగు చర్యలు తీసుకున్నామన్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భక్తులు వేల సంఖ్యలో పాల్గొని శివరాత్రి బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.

ప్రకృతి సోయగాల నడుమ మహానంది క్షేత్రం

ప్రజాశక్తి-మహానంది

దట్టమైన నల్లమల అడవుల మధ్యలో ప్రకృతి సోయగాల నడుమ ఆధ్యాత్మిక పరవశంతో భక్తులకు కనువిందు చేసే ప్రముఖ శైవ క్షేత్రం మహానంది పుణ్యక్షేత్రం. ఈ క్షేత్రంలో ఈశ్వరుడు సాలగ్రామ రూపంలో గోపాదముద్రతో స్వయంభుగా మహానందీశ్వరుని స్వరూపంలో భక్తులకు దర్శమిస్తుంటాడు. ఈ పుణ్యక్షేత్రంలో మహానందీశ్వరునితో పాటు భక్తులకు కొంగుబంగారంగా పిలవబడే శ్రీ కామేశ్వరి దేవి కూడా కొలువై ఉన్నారు. వీరితో పాటు ఈ క్షేత్రంలో అందమైన అద్దాల మండపంతో శ్రీ సీతా సమేత కోదండ రాముల వారీ ఆలయం కూడా ఉన్నది. మహానంది క్షేత్రంలో భక్తులకు ఆలయంలోని శిల్పకళా సంపద కూడా మైమరిపించేలా అగుపిస్తుంది. మహానంది క్షేత్రం అంటే భక్తులకు ముందుగా గుర్తుకు వచ్చేది కోనేరు పుణ్యస్నానాలు. క్షేత్రంలో ఉన్న మూడు కోనేరులు స్వచ్ఛమైన స్ఫటిక రంగులో కనిపించే నీటితో సంవత్సరం పొడుగునా ఒకేలా ప్రవహిస్తూ భక్తులను ఆనంద పరవశంతో నింపుతున్నాయి. ఈ మహానంది పుణ్యక్షేత్రం నంద్యాల నుండి 14 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. ఈ క్షేత్రాన్ని చేరుకోవాలంటే నంద్యాల పట్టణంలోని బస్సులు, ఆటోలు విరివిగా ఉంటాయి.

మహానంది క్షేత్రం సంగ్రహ చరిత్ర

పూర్వం కృతయుగంలో శిలాదుడనే మహర్షి నల్లమల అభయారణ్యములో సంతాన ప్రాప్తి కోసం ఘోర తపమును ఆచరించాడట. ఆ తపమునకు మెచ్చిన పరమేశ్వరుడు

శిలాదమహర్షికి ప్రత్యక్షమై ఏమి కావాలని అడిగారట.అందులకు శిలాదుడు నాక సంతానం కావలెనని కోడారు. శివుడు ఒక అయోనిజుడైన సంతానాన్ని ప్రసాదించెను. అలా కలిగిన పుత్రునకు నందనుడు అని నామకరణం చేసి సకల వేదములను, శాస్త్రములను నేర్పుతూ అల్లారుముద్దుగా పెంచుచుండేనట. కొంతకాలానికి నందనుడు పరమేశ్వరుడిచ్చిన ఈ జన్మను ఆయన సేవలోనే తరించేలా చేసుకోవాలని నిర్ణయించి, తన తండ్రి వలె నందనుడు కూడా ఘోరమైన తపస్సును ఆచరించెను. పంచ భూతములను స్తంభింప చేసి భయంకరమైన తపస్సు చేస్తూ ఉండగా అతనిపై సర్పముల నివాసమైన పుట్ట ఏర్పడెను. ఈ అద్భుత భక్తికి మెచ్చిన ఈశ్వరుడు ప్రత్యక్షమై నాయనా నందనా నీకు ఏమి కావాలి ఎందుకొరకు ఇంత భయంకరమైన తపస్సును చేయుచున్నావు అని అడిగేను. అప్పుడు నందనుడు ఈశ్వరునికి ఎదురుగా ప్రణమిల్లి స్వామి మీ అనుగ్రహంతో జన్మించిన నా ఈ జన్మను మీ సేవతోనే తరింపజేయాలనే తన కోరికను తెలుపుతూ, మీ సేవను చేసుకునే భాగ్యమును కలిగించమని ప్రార్థించెను. నందనుడి నిష్కల్మషమైన భక్తికి సంతోషించిన ఈశ్వరుడు పరమానంద భరితుడై నందనుడుగా ఉన్న ఆ మహర్షిని నందీశ్వరుడిగా (ఎద్దుగా) రూపాంతరం చేసి తన వాహనంగా స్వీకరించిన స్థలమే మహానంది అనగా నందీశ్వరుడు జన్మించిన దివ్య ధామమే ఈ మహానంది క్షేత్రం. ఆయన తపస్సు చేసిన పుట్టనే కలియుగ ప్రవేశానంతరం సాలగ్రామ రూపంగా మారి స్వయంభు మహానందిశ్వరుడిగా ప్రసిద్ధి కాంచెను.

అనంతరం చోళ రాజులు పరిపాలనాకాలంలో ఈ ప్రాంతాన్ని నందనరాజులు పాలించుచుండెనట. ఆ రాజ్యములో ఎనలేని గోవులు ఉండెను. ఆ గోవులు ప్రతినిత్యం అరణ్యంలోకి వెళ్లి మేతమేసి సాయంత్రం గ్రామానికి వచ్చేదట. అలా అన్ని గోవులు చేస్తుండగా అందులో ఒక కపిల అనే గోవు సాయంత్రం వచ్చిన తదుపరి పాలను ఇవ్వకుండగా ఉండెను అది గ్రహించిన కాపరి ఇది ఎందుకు ప్రతినిత్యం పాలు ఇవ్వడం లేదనిని ఆలోచించి ఒకానొక రోజున ఆ కపిల గోవును వెంబడించి రాగా అన్ని ఆవులు వెళుతూ ఉండగా తిరిగి ఒక్క కపిలగోవు మాత్రం అక్కడ ఉన్నటువంటి పుట్టలచుట్టూ ప్రదక్షిణం చేసి ఆ పుట్టలోని బాలుని ఆకారంలో ఉన్న ఈశ్వరుడికి తన పాలను ధారగా పోసేదట. ఆ దశ్యమును చూసిన కాపరి పరుగున వెళ్లి ఆ రాజునకు జరిగిన వృత్తాంతం తెలిపెనట. అది విన్న రాజు ఇది వింతగా ఉన్నదే అని ఇది నిజమా కాదా అనే సందేహంతో మరునాడు వారు ఆ కాపరితో సహా వెళ్లి చూడగా ఆ కపిల గోవు ప్రతినిత్యం వలె ఆ పుట్టను ప్రదక్షిణం చేసి ఆ పుట్టలో బాలుని ఆకారంలో ఉండే ఈశ్వరుడికి పాలను ఇచ్చే దశ్యాన్ని చూసి చలించిపోయి గట్టిగా హరహర మహాదేవ అని అర్చన ఆ శబ్దముతో ఆ పాలు ఇచ్చే కపిల గోవు తనను వెంబడించి ఎవరో వచ్చారని భావించి తన కుడికాలను పుట్టపై ఉంచి అంతర్ధానం (అదృశ్యం) అయ్యిందట. ఆ తదుపరి ఆ రాత్రి ఈ దృశ్యాన్ని ఆలోచన చేస్తూ కలత నిద్ర చెందుతున్న నందన చక్రవర్తికి స్వప్న ప్రత్యక్షమైన ఈశ్వరుడు ఆ రాజునకు నాయనా నా శిష్యుడైన నందనుడు జన్మించిన స్థలమే ఆ పుట్ట శిష్యవాత్సల్యం చేత ఆ పుట్టలో నేను బాలుని ఆకారంలో నివాసం చేస్తున్నాను. కావున నీవు ఎటువంటి భయమును చెందక అక్కడ ఆలయాన్ని నిర్మించు అని ఆజ్ఞాపించెనట. ఆ రకంగా నంద నవుడు చుట్టూ ప్రకారములను నిర్మించాడట. నందీశ్వరుడు జన్మించిన సమయంలో ఈశ్వరుడికి వాహనం లభించిందన్న ఆనందంలో నందీశ్వరుడు జన్మించిన సమయంలో ఈశ్వరుడి అనుగ్రహం కోసం బ్రహ్మ,విష్ణువు ,వినాయకుడు, సుబ్రహ్మణ్య స్వామి, సూర్యుడు, చంద్రుడు, గరుడు వారితో పాటుగా ఈశ్వరుడు స్వయంగా ప్రతిష్టించిన శివలింగంతో తొమ్మిది నందుల ఆలయాలు ఈ ప్రాంతంలో 9 మైళ్ళ దూరంలో ఏర్పడింది. దీనిని సూర్యోదయం నుండి సూర్యాస్తమయం లోపు కాలినడకన దర్శించుకున్నవారికి కైలాస ప్రదక్షిణం చేసిన ఫలము లభించునట. ఇది నందిమండలంగా ప్రసిద్ధి కాంచినది.ఈ ప్రాంతాన్ని మహానంది అని పిలుస్తారు.

శ్రీశైలానికి పోటెత్తిన భక్తజనం

ప్రజాశక్తి - శ్రీశైలం

మహాశివరాత్రి సందర్భంగా క్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లకు జరుగు తున్న బ్రహ్మోత్సవాల్లో స్వామి అమ్మ వారిని దర్శించు కునేందుకు భక్తజనం పోటెత్తింది. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్స రము కూడా భక్తులు పాదయాత్రగా రావడం జరుగు తుంది. అధికంగా ఎండలు ఉన్నప్పటికీ భక్తిపార్వశంతో ఎండలను లెక్కచేయకుండా నల్లమల అడవులలో నడుచుకుంటూ శ్రీశైలం చేరుకుంటున్నారు. పాదయాత్రగా వస్తున్న భక్తులలో 75 శాతం శివ స్వాములు 25 శాతం సాధారణ భక్తులు ఉన్నారు. వెంకటాపురం, బయర్లూటి, పెద్ద చెరువు, మఠం భావి ,భీమనుకొలను, కైలాస ద్వారం, హఠకేశ్వరం సాక్షి గణపతిలో మీదుగా శ్రీశైలం చేరుకుం టున్నారు. నేడు మహాశివరాత్రి కావడంతో ముందు రోజు రాత్రికి అధిక సంఖ్యలో భక్తులు శ్రీశైలం చేరుకుంటున్నారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేం దుకు అధికారులు ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. ముఖ్యంగా పాతాళ గంగ వద్ద గంగలో స్నానాలు ఆచరించే భక్తులకు తగిన ఏర్పాట్లు చేయడం జరుగు తుంది. క్యూ లైన్లలో ఉన్న భక్తులకు మంచినీరు అల్పా హారం అందించడం జరుగుతుంది. స్వామి అమ్మవాళ్ళు దర్శించుకునేందుకు భక్తులకు మెరుగైన దర్శనం కల్పించే విధంగా ఏర్పాటు చేయడం జరిగింది. కమాండింగ్ కంట్రోల్ ద్వారా సీసీ కెమెరాలు పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేయడం జరుగుతుంది. భక్తులు అడిగిన అన్ని ఇచ్చేందుకు 25 లక్షలు లడ్డూ ప్రసాదాలను సిద్ధం చేసి ఉంచడం జరిగింది. అన్నపూర్ణ భవనం లో వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేసేందుకు సిద్ధం చేసి ఉంచడం జరిగింది. క్షేత్ర పరిధిలో అన్న ప్రసాదాలు అందించే స్వచ్ఛంద సేవా సంస్థలకు దేవస్థానం సహాయ సహకారాలు అందించడం జరుగుతుంది.

శ్రీశైల క్షేత్రంలో చూడదగ్గ ప్రదేశాలు..

ప్రజాశక్తి - శ్రీశైలం : కర్నూలు జిల్లాలోని శ్రీశైలం నియోజకవర్గంలో వెలసిన సుప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీశైలం. ఈ క్షేత్రంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లు వెలిశారు. క్షేత్రం ద్వాదశ జ్యోతిర్లింగాలలో మల్లికార్జున స్వామి లింగం ఒకటి, శక్తిపీఠాలలో వెలసిన శ్రీ భ్రమరాంబ శక్తిపీఠం–1, జ్యోతిర్లింగం శక్తి పీఠం ఒకే క్షేత్రంలో వెలసిన మొట్టమొదటి క్షేత్రం శ్రీశైలం. ఈ క్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించు కునేందుకు తెలుగు రాష్ట్రాల నుండే కాక ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాల నుండి కూడా భక్తులకు వస్తుంటారు.

శ్రీశైలం క్షేత్ర చరిత్ర : ఇక్ష్వాకులు, పల్లవులు, విష్ణుకుండినులు, చాళుక్యులు, కాకతీయులు, రెడ్డి రాజులు, విజయనగర రాజులు, శివాజీ లాంటి ఎందరో సేవలు చేసిన మహాక్షేత్రం. శ్రీశైల దేవస్థానం రక్షణ కోసం కొందరు రాజులు చుట్టూ కోట లాంటి పటిష్ట కట్టడం నిర్మించారు. నాలుగు వైపులా నాలుగు పెద్ద గోపురాలు, అద్భుతమైన కట్టడాలు, దేవాలయాలు నిర్మించారు.

శాసన ఆధారాలు : శ్రీశైలం చరిత్రకు ఆధారాలుగా ఉన్న శాసనాల్లో మొదటిది క్రీస్తుశకం 6వ శతాబ్దం నాటిది. మైసూరులోని కదంబ రాజుల తాళ్లగుండి శాసనంలో మొదటిసారి శ్రీశైలం పేరు కనిపిస్తుంది.

సాహిత్య ఆధారాలు : తెలుగు, తమిళ, కన్నడ గ్రంథాలలో దీన్ని ప్రశంసలు విస్తారంగా కనిపిస్తాయి. క్రీస్తుశకం 6, 7 శతాబ్దాల నాటి గ్రంథంలో ఆప్పర, సుందర్, నమ్మంధర్ పేరున భక్త కవులు శ్రీశైలం గురించి రచనలు చేశారు. అందులో తిరుప్పాపురం (శ్రీ పర్వతం) అని పేర్కొన్నారు. క్రీస్తుశకం 14వ శతాబ్దం నాటి సేవ కవి పాల్కురికి సోమనాథుడు తన పండితారాధ్య చరిత్రం దక్షిణ కైలాసమటూ శ్రీశైలాన్ని కీర్తించారు. తెలుగు సాహిత్యంలో 'తొలియాత్ర – కాశీయాత్ర' లో శ్రీశైలం 1830లో ఎలా ఉందన్న వివరాలు దొరుకుతాయి. 1830లో చెన్నపట్నం నుంచి కాశీయాత్రకు వెళ్లిన గ్రంథకర్త ఏనుగుల వీరాస్వామయ్య ఆ ఏడాది జూన్ 16 నాటికి శ్రీశైలం చేరుకున్నారు. ఆయన రాసిన దాని ప్రకారం 1830లో ఈ ప్రాంతంలో ఉండే శ్రీశైలం కొండమీద నివాసయోగ్యమైన పరిస్థితులు లేకపోవడం, క్రూరమృగాల భయం ఉండటంతో ఆత్మకూరు పట్టణంలో కాపురముండేవారు. ఉత్సవాలకు వచ్చే సాధారణ భక్తులకు ఒక్కొక్కరికి ఐదు రూపాయలు అభిషేకానికి, మూడు రూపాయలు వివాహ మహోత్సవం చేయిస్తే ఉత్సవం సెలవులు కాక నలభై మూడు రూపాయలు, దినోత్సవానికి మూడు రూపాయల ప్రకారం నవాబుకు చెల్లించాల్సి వచ్చేది. శ్రీశైలానికి వెళ్లే నాలుగు కాలిబాటల్లో ఆత్మకూరు తప్ప మిగిలిన ఉత్సవాలు కానీ సమానమైన రోజుల్లో వెళ్లేందుకు వీలు లేని స్థితిలో ఉండేవి. అడవి విస్తరించి ఉండడంతో జంతువుల భయం అధికంగా ఉండేది.

స్థల పురాణం : పూర్వం అరుణాసురుడు అనే రాక్షసుడు ఈ ప్రపంచాన్ని పరిపాలించేవాడు. అతను చాలాకాలం పాటు గాయత్రీ మంత్రం జపిస్తూ బ్రహ్మ కోసం తపస్సు చేసి మరణం లేకుండా వరం పొందాడు. దీంతో దేవతలు ఆదిశక్తిని ప్రార్థిస్తారు. అమ్మవారు ప్రత్యక్షమై అరుణా సురుడు తన భక్తుడని, గాయత్రీ మంత్రం జపిస్తూ ఉన్నంతవరకు అతనిని ఎవరూ ఏమీ చేయలేరని చెబుతుంది. ఆ తర్వాత దేవతలు పథకం ప్రకారం దేవతల గురువు అయిన బృహస్పతి దగ్గరకు పంపిస్తారు. అరుణాసురడు దేవ గురువు బృహస్పతి రాక గురించి ఆశ్చర్యం వ్యక్త పరుస్తాడు. బృహస్పతి అందుకు సమాధానంగా ఇద్దరం ఒకే అమ్మవారిని గాయత్రీ మంత్రంతో పూజ చేస్తున్నామని, కాబట్టి ఈ రాకలో వింత ఏమీ లేదని చెపుతాడు. అందుకు అరుణాసురుడు దేవతలు పూజ చేసే అమ్మవారిని నేను ఎందుకు పూజ చేయాలని అహంకరించి గాయత్రీ మంత్రం జపాన్ని మానేస్తాడు. అనంతరం అరుణాసురుని సంహరిస్తారు.

శ్రీశైలానికి పేర్లు : శ్రీశైలానికి సిరిగిరి, శ్రీగిరి, శ్రీ పర్వతం, శ్రీశైలము మొదలైన పేర్లు ఉన్నాయి. శ్రీ అనగా సంపద పర్వతం. శ్రీశైలం అంటే సంపద పర్వతమని అర్థం. దీనికి శ్రీ కైలాసం అనే పేరుతో వ్యవహారం ఉంది. క్రీస్తు శకం 1313లో ఒక శాసనాన్ని అనుసరించి దీనికి శ్రీశైలం అనే పేరు ఉన్నట్లు తెలుస్తోంది.

వసతి సదుపాయములు : క్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకునేందుక వచ్చే భక్తుల కోసం దేవస్థానం సత్రాలు, అతి పెద్ద కాటేజీలు, హోటళ్లు ఏర్పాటు చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడా లేని విధంగా కుల ప్రాతిపదికగా ఎవరికి వారుగా ప్రతి కులం వారికి ఒక సత్రం నిర్వహిస్తున్నారు. శివరాత్రి పర్వదినాలు, కార్తీకమాసాల్లో తప్ప మిగిలిన రోజుల్లో ఎవరికైనా వసతి లభిస్తుంది.

శ్రీశైలం ప్రాంతంలో దర్శనీయ ప్రదేశాలు : శ్రీశైలం చుట్టుపక్కల దాదాపు అయిదు వందల వరకూ శివలింగాలు ఉన్నాయని చరిత్ర చెబుతోంది. పరిసర ప్రాంతాలలో చూడదగిన ప్రదేశాలు, దేవాల యాలు, మండపాలు, చారిత్రక స్థలాలు అనేకం ఉన్నాయి. ముఖ్యమైనవి 1.శ్రీశైల దేవాలయ ప్రాంతం, 2.సున్నిపెంట ప్రాంతం, 3.మండపాలు, పంచ మఠాల ప్రాంతం, 4 అడవి లోని పర్యా టక ప్రాంతాలు, చారిత్రక ప్రదేశాలు ఉన్నాయి.

శ్రీశైల దేవాలయ ప్రాంతం : శ్రీ మల్లికార్జున దేవాలయం అభేధ్యమైన ప్రాకారం లోపల నాలుగు మండపాలతో అపూర్వమైన శిల్ప సంపదతో అలరారే అందమైన దేవాలయం. ప్రధాన గర్భాలయం మాత్రం ఎలాంటి శిల్పాలు లేకుండా సాధారణ నిర్మాణంగా ముష్కరుల నుంచి రక్షణ కోసం కట్టినట్టుగా ఉంటుంది

భ్రమరాంబిక అమ్మవారి గుడి : భ్రమరాంబికా అమ్మవారి దేవాలయం అద్భుతమైన శిల్పకళతో, స్తంభాలతో అద్భుతంగా నిర్మించారు. దేశంలోని అత్యంత విశిష్టమైన శిల్ప కళ కలిగిన దేవాలయంగా ప్రసిద్ధికెక్కింది. దేవాలయంలో గర్భాలయ వెనుక భాగాన గోడకు చెవి ఆన్చి వింటే ఝుమ్మంది భ్రమర నాదం వినిపిస్తుంది.

మనోహర గుండం : శ్రీశైలంలో తప్పకుండా చూడాల్సిన వాటిలో ఇది ఒకటి మనోహర గుండం. చాలా స్వచ్ఛమైన నీరు ఈ గుండంలో ఉంటుంది. శ్రీశైలం చాలా ఎత్తైన ప్రదేశంలో ఉంది. అంత ఎత్తులో కూడా ఆ రాళ్ళల్లో ఇంత చక్కని నీరు ఉండటం నిజంగా చూడవలసిందే. ఈ నీరు చాలా స్వచ్ఛంగా ఉంటుంది. మహానందిలోని కోనేటి నీటిలో స్వచ్ఛత ఎలా ఉంటుందో ఈ చిన్న గుండంలో కూడా అలా కనిపిస్తుంది

పంచ పాండవుల దేవాలయాలు : పాండవులు మల్లికార్జునుని దర్శించుకొని వారి పేరున అయిదు దేవాలయాలను ప్రధాన దేవాలయ వెనుక భాగాన నిర్మించి శివ లింగాలను ప్రతిష్టించారు.

వద్ధ మల్లికార్జున లింగం : ఇది ముడతలు పడిన ముఖంలా ఉన్న శివ లింగం. ఇది చూస్తే అంత అందంగా ఉండదు. బహుశా ముసలితనాన్ని గుర్తు చేస్తుంది. అలాగే ఇక్కడ గంటామఠం, భీమ శంకర మఠం, విభూతి మఠం, సారంగధర మఠం, తదితర పంచ మఠాలు ఉన్నాయి. సారంగధర మఠం శివలింగం రూపంలో ఉండటం ఇక్కడి ప్రత్యేకత. విశ్వామిత్ర మఠం, నంది మఠం మొదలైనవి ఉన్నాయి. ఇందులో కొన్ని కాలగర్భంలో కలిసిపోయాయి.

పర్యాటక ప్రాంతాలు : పాతాళగంగ, సాక్షి గణపతి ఆలయం, శ్రీశైల శిఖరం, పాలధార–పంచదార, ఆది శంకరాచార్యుడు తపస్సు చేసిన ప్రదేశం, హటకేశ్వరం శిఖరం, కదలివనం, భీముని కొలను, చెంచులక్ష్మి, ట్రైబల్ మ్యూజియం, శివాజీ సాంస్కతిక స్మారక భవనం తదితర ప్రాంతాలు పర్యాటకంగా నిలుస్తున్నాయి.

శ్రీశైలానికి రవాణా సౌకర్యాలు : రోడ్డు మార్గాలు హైదరాబాద్ నుండి శ్రీశైలం 212 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ రోడ్డు అటవీ ప్రాంతం గుండాపోతుంది. అటవీశాఖ వారు రాత్రి వేళల్లో ఈ ప్రాంతం గుండా ప్రయాణించటానికి అనుమతించరు. కావున పగటి వేళ మాత్రమే ప్రయాణించాలి. గుంటూరు నుంచి శ్రీశైలం 225 కిలోమీటర్ల దూరంలో ఉంది. గుంటూరు నుండి నరస రావుపేట, వినుకొండ మీదుగా వచ్చే మార్గం వద్ద కర్నూలు రోడ్డుతో కలుస్తుంది. అక్కడి నుండి శ్రీశైలానికి కొండమార్గంలో ప్రయాణం 53 కి.మీ దూరం ఉంది. కొండల మధ్యగా ప్రయాణం ఆహ్లాదకరంగా ఉంటుంది.

రైలు మార్గాలు : భారతదేశంలో ఏ వైపు నుంచి అయినా అటు గుంటూరు మీదుగా ఇటు గుంటకల్ మీదుగా మార్కా పురం వరకు రైలు సౌకర్యం ఉంది. అక్కడి నుండి బస్సు సౌకర్యం ఉంది.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

కిరణ్మయి జగనన్న మహిళా మార్ట్ అధ్యక్షురాలు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం మనం మార్చి 8వ తేదీన ప్రతి సంవత్సరం జరుపుకుంటూ ఉంటాం అయితే నిజానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం అనేది కార్మిక ఉద్యమం నుంచి పుట్టుకొచ్చింది. 1908 న్యూయార్క్ సిటీలో కొన్ని వేలమంది మహిళా కార్మికులు వాళ్ల చేసే పని గంటలను తగ్గించాలని వాళ్ళు చేసే పనికి తగిన వేతనాలు ఇవ్వాలని ఓటు హక్కు కల్పించాలని వీటన్నింటిని కూడా డిమాండ్‌గా పెట్టుకొని ఒక పెద్ద ప్రదర్శనను చేశారు. ఆరోజు మార్చి 8న దానిని అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా గుర్తించి అన్ని దేశాల వాళు కూడా ఈరోజు జరుపుకుంటున్నారు. అన్ని రంగాల్లో ముందడుగు వేస్తూ పురుషులతో సమానంగా అన్ని అన్నింటిలో రానిస్తున్నారు. అయినా ఇప్పటికీ కూడా మహిళలు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా ఇంకా ఎంతో ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇంకా ఇంకా ఎదగాల్సిన అవసరం చాలా ఉంది. లింగ వివక్షత, పితృస్వామ్య ధోరణలు ఇప్పటికి కూడా కొనసాగుతూనే ఉన్నాయి. వీటన్నింటినీ కూడా అధిగమించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మనం ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరూ కూడా సంఘటితమై వాళ్లకర్తవ్యాలను ఎంచుకుని మునుముందు ఏం చేయాలి అనే విషయాలపై ఒక అవగాహన పెంచుకోవల్సిన అవసరం ఉంది. మన మహిళల కోసం ప్రత్యేకించి ఏర్పాటైన రోజు కాబట్టి మనందరం కూడా నిజంగా మహిళా దినోత్సవం తప్పకుండా మర్చిపోకుండా జరుపుకోవాలని మహిళలందరూ మన పిల్లలకు కూడా ముఖ్యంగా మగ పిల్లలకి స్త్రీల పట్ల అమ్మాయిల పట్ల గౌరవాన్ని పెంచే విధంగా చిన్నప్పటి నుంచే వాళ్లకి చెప్తూ రావాలి. చాలా మటుకు పిల్లలు అమ్మ మాట వింటారు. కాబట్టి తల్లే మొదటి గురువు చాలా వరకు మహిళలపై అత్యాచారాలు కావచ్చు యాసిడ్ దాడులు ఇలాంటివన్నీ కూడా మనం తగ్గించడానికి వీలుంటుంది. మహిళలందరూ కలిసి మహిళా సమస్యలపై ఏం చేస్తే బాగుంటుంది అనే అంశాలపై మన సమావేశాలలో చర్చించుకుంటాం కాబట్టి చాలా విషయాల గురించి మనకు అవగాహన వస్తుంది. మహిళా దినోత్సవాన్ని ప్రతి మహిళ కూడా జరుపుకోవాలని కోరుకుంటున్నాను.

ఘనంగా దుర్గా భోగేశ్వరుడి గ్రామోత్సవం

ప్రజాశక్తి - గడివేముల : మండలంలోని శ్రీ దుర్గా భోగేశ్వర ఆలయంలో మహాశివరాత్రి పండగ పురస్కరించుకొని దుర్గా సమేత భోగేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను గడిగరేవుల గ్రామం నుంచి గురువారం పురవీధుల గుండా మేల తాళాల నడుమ భక్తిశ్రద్ధలతో గ్రామోత్సవం వరప్రయాణం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్యాంసుందర్ శర్మ, ఆలయ చైర్మన్ సునీల్ కుమార్‌రెడ్డి, ధర్మకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

విశిష్టతను సంతరించుకున్న శ్రీకాశీ చంద్రమౌళీశ్వర స్వామి దేవాలయం

మహాశివరాత్రికి కొత్త బిజినవేములలో కార్యక్రమాలు

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు మండలం కొత్త బిజినవేముల గ్రామంలో శ్రీకాశి చంద్రమౌళీశ్వర స్వామి దేవస్థానానికి ఎంతో విశిష్టత, ప్రత్యేకత ఉంది. దాదాపు 200 యేళ్ల చరిత్ర కలిగిన ఈ దేవాలయంలో ప్రతి సంవత్సరం శివరాత్రికి అనేక ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పూర్వం వీరశైవ లింగాయత్ నాగమ్మ (పిల్లలనాగమ్మ) అవ్వ తనకు పిల్లలు లేకపోవడం చేత ఈ దేవాలయానికి దాదాపు 70 ఎకరాలను భూమి దేవుని మాన్యానికి ఇచ్చారని గ్రామస్తులు తెలిపారు. పిల్లల నాగమ్మ అవ్వ ఇచ్చిన దేవుని మాన్యం భూమిలో దాదాపు 60 ఎకరాలు శ్రీశైలం బ్యాక్ వాటర్‌లో మునిగిపోయిందని, మిగిలిన 10 ఎకరాలు దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధీనంలో ఉండి దాని నుండి వచ్చే

ఆదాయంతో గ్రామస్తుల సహకారంతో నేటి వరకు తిరుణాల మహోత్సవం వైభవంగా నిర్వహించుకుంటున్నామని గ్రామస్తులు తెలిపారు. 1981లో బిజినవేముల గ్రామం శ్రీశైలం బ్యాక్ వాటర్‌లో మునిగిపోయింది. 1994 మార్చి 4న శ్రీ కాశీ చంద్రమౌళీశ్వర స్వామి దేవస్థానం పునఃప్రతిష్ట, అదే స్థలంలో దేవాలయం పునః నిర్మాణంను దాదాపు 20 సెంట్లు స్థలంలో గుడి నిర్మాణం చేశారు. గుడిపైన ఎటువంటి చుట్టుపక్కల ఇల్లు నీడ పడకుండా గుడి నిర్మాణం చేయడం ఇక్కడి విశేషం. ఉప్పరి బంగారి కాశీకి వెళ్లి నాగలక్ష్మయ్య సహకారంతో, కొంతమంది గ్రామ పెద్దల సహకారంతో కాశీ నుండి శివలింగాన్ని తీసుకొని తెచ్చి ఇక్కడ కాశీ చంద్రమౌళీశ్వరునిగా ప్రతిష్ట చేశారు. నవగ్రహ మండపనిర్మాణాన్ని బండారి దీవమ్మ 2001 జనవరి 29న నిర్మాణం చేయించారు. అప్పటినుండి నేటి వరకు పాత గ్రామంలో ఏ విధంగా తిరుణాల జరుగుతుందో అదే విధంగా తిరుణాల నిర్వహించుకోవడం ఇక్కడ ఆనవాయితిగా

నడుస్తోంది. గ్రామంలో శివపార్వతుల కళ్యాణం పూర్వపు విధంగానే వైభవంగా నిర్వహిం చుకుంటున్నారు.

శివరాత్రికి ప్రత్యేక కార్యక్రమాలు : శివరాత్రి సందర్భంగా 1వ రోజు శ్రీహైమావతి సమేత కాశీ చంద్రమౌళీశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం, రెండవ రోజు సాయంత్రం 5 గంటల సమయంలో ప్రభోత్సవం, 3వ రోజు సాయంత్రం ఐదున్నర గంటలకు రథోత్సవం, నాలుగవ రోజు సాయంత్రం నాలుగు గంటలకు పారువేట కార్యక్రమం, ఐదవ రోజు ఉదయం 9 గంటలకు తీర్థావళి కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తారు.